నిండు ప్రాణం బలిగొన్న ఆర్.యమ్.పి

2



# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక



వృద్ధుల పెన్షలకు దారేది...!

• బూడదలో నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధులు.
• కనీస మరమ్మత్తులు చేపించని అధికారులు.

3



సూర్యాపేట | ఆదివారం | 28-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 154 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడివేడి చర్చ

• హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన
• అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు
• బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
• కెసిఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారం
• హరీష్ రావుకు డిప్యూటి సిఎం భట్టి గట్టిగా కౌంటర్





హైదరాబాద్,జూలై27( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళు ,, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023-24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇప్పుడు రూ. 25,617 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ. 7,773 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకు న్నారు.' అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి? నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ. 23 వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు

అడిషనల్ రెవెన్యూ మొబులైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ. 5 వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ. 72 వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి. మేము పదేళ్లలో చేసింది రూ. 4.26 లక్షల కోట్లు. కానీ, మేము రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేశామని భట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కరోనా, కేంద్ర విధాన నిర్ణయాల వల్ల రూ. 42 వేల కోట్ల అప్పులు అనివార్యంగా చేయాల్సి వచ్చింది. అవి కూడా తీసేస్తే మేము నికరంగా చేసిన అప్పు రూ. 3,86,890 మాత్రమేనని అని హరీష్ రావు వివరించారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఏ ప్రభుత్వ మైనా సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తే.. అవి ప్రజల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్, ఆరోగ్య శ్రీ, 108 సేవలను మార్చకుండా అమలు చేశాము' అని హరీష్ రావు వివరించారు. ఈ క్రమంలో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హరీష్ రావు మధ్య సంవాదం నడిచింది.



## అవినీతికి పరాకాష్టగా
# కెసిఆర్ పాలన

• పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
• గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం
• గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి
• అబద్దాలతో సభను ఇంకా తప్పదోవ పట్టించలేరు
• అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై27( నిజం చెపుతాం న్యూస్ )

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డుల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు.

# మీ ధర్నాకు ..మా సంఘీభావం ఎందుకు

• బిజెపితో అంటకాగినందుకు ఇవ్వాలా
• మణిపూర్ ఘటనలపై నోరు మెదపనందుకా
• ఎక్స్ వేదికగా ..జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఘాటు విమర్శలు




అమరావతి,జూలై27 నిజం చెపుతాం న్యూస్ )

జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. పార్టీ ఉనికి కోసం దిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? 5 ఏళ్లు భాజపాతో అక్రమ సంబంధం పెట్టుకుని విభజన హక్కులు, ప్రత్యేక హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా?

మణిపుర్ ఘటనపై ఇన్నాళ్లు నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకురావడం విడ్డూరం అంటూ విమర్శలు ఎక్కుపెట్టారు. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భాజపాకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్ఆర్ వ్యతిరేకించిన మతతత్వ భాజపాకే జై కొట్టారు కదా? మణిపుర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. అందులో జగన్ స్వలాభం తప్ప... రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా.. ఇప్పుడు కలిసి పోరాడుదాం అంటున్నారని షర్మిల విమర్శించారు. ఏపీ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి షర్మిల తన సొంత అన్న అని చూడకకుండా జగన్‌పై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఏపీసీసీ చీఫ్ హోదా చేపట్టాక.. తన మాటలకు మరింత పదును పెట్టారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై సొంత అన్నపైనే షర్మిల ఎదురుదాడికి దిగారు. తాజాగా మరోసారి జగన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ షర్మిల మాటల తూటాలు పేలారు. ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జగన్ ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ ధర్నాకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమితో పాటు విపక్ష ఇండియా కూటమి కూడా జగన్ ఆహ్వానం పంపారు. అయితే ఎన్డీయేలో ఉన్న టీడీపీకి వ్యతిరేకంగా మిత్రపక్షాలు మాట్లాడలేరు కాబట్టి వారంతా ధర్నాకు దూరంగా ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కీలక పార్టీల నుంచి పలువురు నేతలు జగన్ ధర్నాకు వచ్చి మద్దతు తెలిపారు. కానీ.. కాంగ్రెస్ మాత్రం దూరంగా ఉండిపోయింది. దీనిపై ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ధర్నాకు ఎందుకు మద్దతు ప్రకటించలేదని జగన్ ప్రశ్నించారు. దీనిపై తాజాగా షర్మిల్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలంటున్న జగన్ గారు... మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని అంటూ తిరిగిప్రశ్నించారు.

# కమలాహ్యారిష్‌కు భారీ విరాళం

కథనాలతో నెట్‌ఫ్లిక్స్ బాయ్‌కాట్‌కు పిలుపు

నెట్టింట్ జోరుగా సాగుతున్న చర్చ



వాషింగ్టన్,జూలై27( నిజం చెపుతాం న్యూస్ )

ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట్లో హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా డెమోక్రాటిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉన్న కమలా హారిస్‌కు ఆ ఓటీటీ సహ వ్యవస్థాపకుడు రీడ్ హేస్టింగ్స్ భారీ విరాళం ఇచ్చినట్లు కథనాలు వెలువడటమే అందుకు కారణం. ఆయన సుమారు 7 మిలియన్ల డాలర్లు విరాళం ఇచ్చినట్లు వాటి సారాంశం. ఒక రాజకీయ ప్రచారానికి ఇప్పటివరకు హేస్టింగ్స్ ఇచ్చిన పెద్దమొత్తం ఇదేనని సమాచారం. నిరాశకు గురిచేసిన డిబేట్ తర్వాత మేం మళ్లీ గేమ్‌లోకి వచ్చాం అని హారిస్‌ను ఉద్దేశించి హేస్టింగ్స్ వెల్లడించినట్లు తెలుస్తోంది. దాంతో క్యాన్సిల్ నెట్‌ప్లిక్స్ హ్యాష్‌ట్యాగ్ నెట్టింట్లో ట్రెండ్ అవడం మొదలైంది. నేను గతంలోనే ఆ పనిచేశా. మీరు క్యాన్సిల్ చేయకపోతే ఇప్పుడు చేయండి అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. మనకు ఎన్నో ఓటీటీలు అందుబాటులో ఉన్నాయి. దేశభక్తులారా ఏం చేయాలో మీకు తెలుసుగా..? ఆయన మద్దతుకు ప్రతిఫలం అందించండి అంటూ మరొకరు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. వీరంతా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మద్దతుదారులని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. కొన్ని నెలల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇటీవల కాలంలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్‌పై ఒక దుండగుడు హత్యాయత్నానికి పాల్పడటంతో ఆయనకు లభిస్తోన్న మద్దతు అనూహ్యంగా పెరిగింది.

# భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

రెండో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం,జూలై27నిజం చెపుతాం న్యూస్ )భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 52.1 అడుగుకు చేరుకుంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలం నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రమాద స్థాయిలో వరద ప్రవాహం ఉండడంతో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ప్రకటించారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే సూచించారు.

# ప్యారిస్ ఒలంపిక్స్ వేడుకల్లో చిరంజీవి దంపతులు


ఫోటోను షేర్ చేసిన చిరు



హైదరాబాద్,జూలై27(నిజం చెపుతాం న్యూస్ )

ప్రపంచమంతా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఒలింపిక్స్ వేడుకలు పారిస్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు చూసేందుకు పలువురు సినీ తారలు, సందర్శకులు తరలివచ్చారు. అగ్ర కథానాయకుడు చిరంజీవి కుటుంబం ఒలింపిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే.

## ఘనంగా కిసాన్ మోర్చా ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,జులై27 (నిజంచెపుతాం):

కిసాన్ మోర్చ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, చౌటుప్పల్ సీనియర్ బిజెపి నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు వాకింగ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల భూపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఎర్రసాని సతీష్‌కుమార్,కలకుంట్ల శివ, సప్పిడి శ్రీమాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు, గ్లాసులు పంపిణీ చేసిన - హెడ్ కానిస్టేబుల్



పార్వతీపురం, జూల్కై 27,(నిజం చెపుతాం ప్రతినిధి) : భారతరత్న, భారతదేశ 11 వ రాష్ట్రపతి డా. ఏపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి (హెడ్ కానిస్టేబుల్-1273) సీతానగరం మండలం, ఇప్పలవలస గ్రామంలో వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు దుప్పట్లు(రగ్గులు) ,గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన ఐటీ కోఆర్డినేటర్ పైల సత్యన్నారాయణ మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఉడుముల సూర్యనారాయణ, కలిపిండి శ్రీరాములు , సంబంగి రేగునాయుడు , అజ్జాడ పరిశిరాము, రాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక సరఫరా ఉచితమే..



పార్వతీపురం, జూలై 27(నిజం చెపుతాం ప్రతినిధి) : ఇసుక సరఫరా ఉచితమేనని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక సరఫరా ఉచితమే అని, ఇసుక తవ్వి తీయుటకు, ఇతర నిర్వహణకు, రవాణాకు జరిగే ఖర్చులను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఇతర ఖర్చులు ఏమి ఉండదని, దానిని అధికారులు పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. స్థానికంగా ఉండే చిన్న రీచ్ లకు మార్గదర్శకాలు రావలసి ఉందని, అటువంటి చోట్ల జేసిబీలు వినియోగించారాదని ఆయన స్పష్టం చేశారు. ఇసుక రీచ్ ల వద్ద తాగు నీటి వసతులు, ఇతర మౌలిక వసతులు దెబ్బతినరాదని ఆయన అన్నారు. ఒడిషా అనుమతులతో ఆంధ్రా ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, వాటిని పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా అనుమతులు లేని రీచ్ లలో తవ్వకాలు జరగరాదని అన్నారు. అనుమతులు లేని చోట్ల చేస్తే భారీ అపరాధ రుసుములు విధించడం జరుగుతుందని, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇసుక సరఫరా పక్కాగా జరగాలని, ప్రతి అంశానికి రికార్డులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రీచ్ లు నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాకు అవసరమగు ఇసుక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని ఆయన ఆదేశించారు. వంశధార నదీ తీరంలో కొత్త ఇసుక రీచ్ ల లభ్యతను గుర్తించాలని ఆయన సూచించారు.

భామిని మండలం కాట్రగడ వద్ద అనుమతుల మేరకు ఇసుక వెలికి తీసి 10 రోజుల్లో కార్యకలాపాలు మొదలు పెట్టాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్ణయించింది. నేరేడి, పసుపూడి వద్ద ఇసుక రీచ్ లను ప్రారంభించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని కూడా నిర్ణయించింది.

జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 43 ప్రకారం జూలై 8వ తేదీ నుండి ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. కిలోమీటర్ల దూరం మేర రవాణా చార్జీలు విధించడం జరుగుతుందని, దీనిని ఖరారు చేయడం జరుగుతోందని అన్నారు.

పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వెంకట రమణ, జిల్లా గనుల శాఖ అధికారి కె శ్రీనివాస రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి ఎం శశి కుమార్ , జిల్లా భూగర్భ జలాలు శాఖ అధికారి ఎ రాజశేఖర రెడ్డి, వంశధార ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి..

- పారిశుభ్రంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..
- మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన మధ్యాహ్న భోజనం అందించండి.:-
- ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించండి.:-
- ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రతిరోజు త్రాగు నీటి పరీక్షలు చేయాలి.:-
- వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలి.:- సబ్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ









ఆదోని/జూలై:-27(నిజం చెబుతాం)సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం నందవరం మండలం హలాహర్వి గ్రామంలో ప్రభుత్వ శాఖల పనితీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. గ్రామ సచివాల సిబ్బంది ప్రతి ఒక్క రూ ప్రతి ఇంటిని దర్శించి వారి యొక్క సమస్యలను తెలుసుకొని గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యే సమస్యలు ఉంటే వెంటనే గ్రామ స్థాయిలోనే పూర్తి చేయాలన్నారు. ఒకవేళ ఆ సమస్య మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఉంటే వారికి అర్థమయ్యే విధంగా ఓపికతో సమాధానం చెప్పాలి. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపిస్తే వారికి శాఖ పరమైన చర్యలు తప్ప ఉన్నారు.

గ్రామంలో పారిశుద్ధ్యం పనులు పరిశీలించగా అసహనం వ్యక్తం చేశారు. ప్రతి రోజు గ్రామంలో పారిశుద్ధ్యం పనులు పై పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే జబ్బులు రావు అని తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సచివాలయ సిబ్బందికి సబ్ కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలని సబ్ కలెక్టర్ సూచించారు హల హర్వి గ్రామంలో సబ్ కలెక్టర్ విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం తప్పనిసరిగా అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వారు స్వయంగా రుచి చూసి రైస్ చాలా మెత్తగా ఉడికించారు, ఇలా కాకుండా నాణ్యతతో కూడిన భోజనాన్ని అందజేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సబ్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విద్యార్థులలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో భాగంగా మీకు పుస్తకాలు, బ్యాగ్స్, షూస్, సాక్స్, యూనిఫాం అందజేశారా అని సబ్ కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణంలో ఉన్న గదిని తనిఖీ చేయగా విద్యార్థులకు ఉపయోగపడే బెంచ్ లను ఎందుకు గదిలోను పెట్టి ఉంచారని, ఎందుకు ఉపయోగించడం లేదని సంబంధిత అధికారిని ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు వెల్ఫేర్ అసిస్టెంట్ గ్రామంలో ఉండే ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షణ చేయాలన్నారు.లిగ్రామంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభలో పాల్గొని గ్రామ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... గ్రామస్థాయిలో చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అయ్యే విషయాలు కూడా గ్రామస్థాయిఅధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి యొక్క పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా గ్రామంలో త్రాగునీటి పరీక్షలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో సర్పంచ్ బాధ్యత కూడా ఎంతో విలువైనది సర్పంచ్ కూడా గ్రామాని పర్యవేక్షణ చేయాలని సూచించారు.లిఅనంతరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోజు ఒపి ఎంతమంది మంది వస్తూనారు. గ్రామంలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని సంబంధించిన వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ రూమ్ తనిఖీ చేసి వాటి కాల పరిమితిని పరిశీలించారు. స్వయంగా సబ్ కలెక్టర్ గారే రక్త పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమానికి డిఎల్పిఓ నూర్జహాన్, డి ఎల్ డి వో నాగేశ్వరరావు, తాసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఎంఈఓ రఘునాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## నిండు ప్రాణం బలిగొన్న ఆర్.యమ్.పి మల్లిఖార్జనరెడ్డి

- తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

వినుకొండ రూరల్ జూలై 27 (నిజం చెపుతాం) ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంజక్షన్ వికటించి శ్రీను మృతి చెందడం పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శ్రీను మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జీ.వి

బాదిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అసమర్ధ వైద్యంతో పేద రైతు కూలీని బలి తీసుకున్న ఆర్ఎంపి మల్లికార్జున రెడ్డి పై పోలీస్, వైద్య శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న శ్రీను మృతదేహాన్ని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు సందర్శించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడుతూ నూజెండ్ల మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన మేకలు కాసుకునే పేద రైతు కూలీ తాటి శ్రీను (32) కాలికి కురుపు (గడ్డ) రావడంతో శనివారం రవ్వారంలోని ఆర్.ఎం.పి వైద్యులు మల్లికార్జున రెడ్డి వద్దకు వెళ్లగా కాలిపై కురుపును తొలగించి ఇంజక్షన్ చేయడంతో శ్రీను శరీరమంతా దద్దులు రావడం, వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు శ్రీనుని వినుకొండ తరలిస్తుండగా మృతి చెందడం బాధాకరమన్నారు. కాలికి కురుపుతో వెళ్లిన శ్రీనుకు ఆర్.ఎం.పి ప్రాథమిక అందించకుండా, నిబంధనలకు విరుద్ధంగా కురుపు గడ్డ తొలగించడం, ఇంజక్షన్ చేయడం తో వికటించి చనిపోవడం జరిగిందన్నారు. ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డి అసమర్థ వైద్యంతో పేద రైతు కూలీ ప్రాణం పోయి భార్య, నలుగురు పిల్లలు అనాథలు అవడానికి కారకుడయ్యాడని, శ్రీను మరణానికి కారకుడైన ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డి పై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆర్ఎంపీ పరిధిని దాటి కురుపు గడ్డను తొలగించడం, నొప్పితో బాధపడుతున్న శ్రీనుకి ఎక్స్పైరిడి డేట్ ఇంజక్షన్ చేయటం వలన వికటించి చనిపోయాడని, ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, మండల టిడిపి అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, టిడిపి నాయకులు గురునాథం, సోమేపల్లి బ్రహ్మయ్య ,రొడ్డ వీరాంజనేయరెడ్డి, గంగినేని బాబు ,గంగినేని ఆంజనేయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులైన డమేరియాపై అవగాహన సదస్సు

వినుకొండ రూరల్ జూలై 27 (నిజం చెపుతాం) ఏనుగుపాలెం గ్రామపంచాయతీ నందు స్టాప్ డయేరియా అవగాహన సదస్సులు సర్పంచి మాదినేని వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ జల జీవన్ మిషన్, ఓడిఎఫ్ ప్లస్ జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒడియా ప్లస్ ద్వారా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించుకోవాలని, కట్టించుకున్న మరుగుదొడ్లు ఉపయోగించాలని తెలియజేశారు. తద్వారా సీజనల్ వ్యాధులైన డయేరియా వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేసినారు. టీడీపీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ త్వరలోనే ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్ ఇప్పిస్తామని, డ్రైనేజీలు లేని రోడ్లకు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తానని ఇప్పటికీ కొన్ని వీధులలో సైడ్ కాలువలు లేవు కనుక సైడ్ కాలవలు ఏర్పాటు చేస్తామని, గ్రామ అభివృద్ధికి అన్ని విధాలతో తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మ రామాంజమ్మ, పంచాయతీ కార్యదర్శి ఆర్. నరసయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి చందు, ఏఎన్ఎం దేవిక, ఆశ వర్కర్, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసిన బిసి నాయకులు



మునుగోడు జులై 27 (నిజం చెబుతాం): హైదరాబాదులో ప్రిన్సిపాల్ సెక్రటరీ కలిసిన బీసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచేరి వెంకన్న గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర విద్యా సంఘం నాయకులు కాదగోని మహేష్ గౌడ్, తదితరులు కలిసి సన్మానించారు...

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం జులై 27 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నారాయణపురం మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ముద్దంగుల నరసింహ్మా,ఎం డి అక్బర్ ఆలీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంధుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి, ఉప్పల రమేష్,చిలువేరు కృష్ణ,అందె నరేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ




సంస్థాన్ నారాయణపురం జులై 27 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ మర్యాదపూర్వకం కలిశారు.ఈ సందర్భంగా నారాయణపురం మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, ఉప్పల రమేష్,అందె నరేష్ యాదవ్,చిలువేరు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వర్ధంతి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 27 (నిజం చెపుతాం) మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నేతాజీ హైస్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, బిసి మిర్యాలగూడ నియోజకవర్గం కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, జిల్లా కార్యదర్శి బంటు కవిత, ఉపాధ్యాయులు నూరి, అలివేలు, డి సునీత,,జే. సునీత జబీనా కళ్యాణి విద్యార్థులు తదితరు పాల్గొన్నారు

## ఉత్సవాలకు ముస్తాబైన కొత్తచెరువు పెద్దమ్మ గుడి



సంస్థాన్ నారాయణపూర్ జులై 27 (నిజం చెబుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలోని కొత్తచెరువు పెద్దమ్మ గుడి ఉత్సవాలు ఆదివారం ఉదయం ప్రారంభం అవుతున్నాయి.ఈ సందర్భంగా శనివారం పెద్దమ్మ గుడి ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు రైతులు చేపట్టారు. ఈ ఉత్సవాలలో చుట్టుపక్కల రైతులు దాదాపు 50 మంది హాజరై ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పల రాజయ్య,బోయిని నరసింహ, ఉప్పల కృష్ణ,బైకని నరేందర్, మందుల ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**
**బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్**



రాజాపేట,జులై27( నిజంచెపుతాం) రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమై కీలకమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పాత రిజర్వేషన్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణ జరపాలనే తీరును నిరసిస్తూ బిసి కులగనన చేపట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం,వివిధ కుల సంఘాలు,రాజకీయ పక్షాల నాయకులు శనివారం రాజపేట మండల కేంద్రంలోని గాంధీ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డిలో డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కులగణన వెంటనే చేపట్టాలని. కులగణన చేపట్టిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.దేశ జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేంద్ర బడ్జెట్లో బీసీలను విస్మరించడం తీవ్ర విచారకరమన్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నేత మోత్కుపల్లి నవీన్ కుమార్,దళిత హక్కుల పోరాట సమితి నేత ఇప్పల రమేష్, గొల్లపల్లి సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి




వలిగొండ జూలై 27 (నిజం చెపుతాం)

2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను అడ్డగించిన సిపిఎం నాయకులు రైతులు

శనివారం సిపిఎం పోరుబాటలో భాగంగా మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ధర్నా కార్యక్రమం కొనసాగుతుండగా గౌరెల్లి- భద్రాచలం భూనిర్వాసితులతో స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్డీవోను సిపిఎం నాయకులు రైతులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ మండల పరిధిలోని గౌరెల్లి-భద్రాచలం మరియు ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో అనేకమంది పేదల, చిన్న సన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని ప్రభుత్వం వారికి ఇచ్చే పరిహారం కేవలం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఇవ్వడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే బహిరంగ మార్కెట్లో భూములకున్న విలువను ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం చీర్క శ్రీశైలం రెడ్డి కలకూరి రామచందర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దుబ్బ లింగం, కవిడే సురేష్, కల్కూరి ముత్యాలు, భీమనబోయిన జంగయ్య, నాయకులు దొడ్డి బిక్షపతి, దయ్యాల సత్యరాములు, కొమ్ము స్వామి, వేముల నాగరాజు, కందకట్ల సాయి రెడ్డి, బందారపు ధనంజయ, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, నారి రామస్వామి, వేముల లక్ష్మయ్య, ఉంద్రాటి పాపయ్య, ఆలకుంట్ల నరసింహ, మారబోయిన ముత్యాలు, పోలేపల్లి పెద్ద స్వామి, సలిగంజి మురళీకృష్ణ, ఇమ్రాన్, రైతులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం కు ఘన నివాళులు



ఆలేరు జులై 27 (నిజం చెపుతాం)

భారత రత్న మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేరు తెలియని భారతీయుడు ఉండడని అలాంటి మహోన్నతమైన వ్యక్తి అబ్దుల్ కలాం అని భారతదేశపు మీసైల్ మాన్ గా పేరుగాంచిన గొప్ప వ్యక్తిని ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి సాంకేతికతకు ఎనలేని కృషి చేసిన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని అదేవిధంగా భారతదేశం 1998 లో ప్రోక్రాన్ అనుపరీక్షలలో కీలకమైన సంస్థగత,సాంకేతిక,రాజకీయ పాత్ర పోషించారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,ప్రముఖ పాత్రికేయులు కుర్షిద్ పాషా,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను నరేందర్,స్పందన ఫౌండేషన్ చైర్మన్ పంతం కృష్ణ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఐలి సందీప్,కాంగ్రెస్ నాయకులు సుదాగాని సాగర్,బిఆర్ఎస్ నాయకులు ఎండి.ఫయాజ్,కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు అశోక్,కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా సహాయ కార్యదర్శి మొరిగాడి సిద్దులు, కన్స్యూమర్ రైట్స్ పట్టణ అధ్యక్షులు మొరిగాడి ఉపేందర్,రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కళ్లెం జితేందర్,ఎం.డి.నజీర్,ఎర్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి



మహిళా శిశు దివ్యంగా వయోవృద్ధుల శాఖ యాదాద్రి భువనగిరి

సంస్థాన్ నారాయణపురం జులై 27 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని కస్తూరిబా హాస్టల్ను మహిళా శిశు,దివ్యాంగ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ యాదద్రి భువనగిరి వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భేటీ పడావో,బేటి బచావో,కార్యక్రమంతో ముందుకెళ్తూ చదువుతో పాటు ఆటలలో కూడా ప్రావీణ్యం సాధించాలని చెప్పారు.ఆహ్లాదకరమైన జీవితం ఆరోగ్యకరమైన అలవాట్లతో ఉత్తమంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ?

## వృద్ధుల పెన్షలకు దారేది...!

- **బూడదలో నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధులు.**
- **కనీస మరమ్మత్తులు చెపించని అధికారులు.**



ఆలేరు జులై 27 (నిజం చెపుతాం)


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోస్టు ఆఫీస్ కు వివిధ రకాల పెన్షనర్లు,ప్రజలు వివిధ పనులపై పోస్ట్ ఆఫీస్ కు వెళుతుంటారు.అలాగే ఈ దారిలో గ్రంథాలయము,టెలిఫోన్ ఎక్స్చేంజ్ కార్యాలయం కూడా ప్రజలు ఈ దారిలోనే వెళుతుంటారు.కానీ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఈ దారి పూర్తిగా బురదమయమై వృద్ధులకు,ప్రజలకు ఆ దారి వెంబడి నడుచుకుంటూ వెళ్ళాలంటే ఏక్కడ జారి కింద పడిపోతమో అని భయం భయంగా వెళ్తున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమత్తులు చెప్పించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు వృద్ధాప్య పెన్షన్ దారులు మరియు ప్రజల తరపున శనివారం నాడు ఒక ప్రకటనలో కోరారు.

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధికి సన్మానం



మునుగోడు జులై 27 (నిజం చెబుతాం): బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గా ఎన్నికయిన మాదగోని నరేందర్ గౌడ్ ని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్ ఈరోజు చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, నియెజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, (బొబ్బిలి) దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి




భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్

యాదగిరిగుట్ట,జులై27 (నిజంచెపుతాం)భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం బీజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన శనివారం హోటల్ మయూరిలోనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు అన్నారు.ఎమ్మెల్యేల కొనుగోలులో పై ఉన్న శ్రద్ధ ప్రజా పాలనలో లేకపోవడం.శోచనీయం అని, అతి తక్కువ కాలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి ,జెల్లా భాను చందర్,ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్ గౌడ్,బోడ రాధా,బోడ బుచ్చిబాబు ,మందోజు నరేష్ ,సుడుగురాజు రెడ్డి,బూడిద నవీన్ ,బొడ్డు సుజాత సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్ ,తాళ్ల భాస్కర్ రెడ్డి ,బెలిజ అశోక్ ,జవహర్ ,బొమ్మగాని రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేసిన పూర్వ విఆర్ఓల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ

ఆలేరు జులై 27 (నిజం చెపుతాం)



తెలంగాణా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విఆర్ఓ వ్యవస్థ పునరిద్దించడం గురించి మరియు వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలోని అందరూ శాసనసభ్యులకు ఇచ్చిన మెమోరాండంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శనివారం నాడు శాసనసభలో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ లో భాగంగా వీఆర్వో,వీఆర్ఏ ల వ్యవస్థలను రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థ ను అస్తవ్యస్తం చేసిన విషయంపై మరియు రెవెన్యూ శాఖ సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదనీ.కావున ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కు పూర్వ విఆర్ఓల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెమొరాండం అందజేసిన పోరాట కమిటీ



ఆలేరు జులై 27 (నిజం చెపుతాం)

ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించే విధంగా ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలని కోరుతూ ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీ మెయిన్ గేటు ముందు,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య ను కలిసి మెమొరాండం ఇచ్చినట్లుగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పనుపునూరి వీరేశం మాట్లాడుతూ మెమొరాండం స్వీకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య ఆలేరు ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా తప్పకుండా కృషి చేస్తానని,సాధించి తీరుతామని హామీ ఇచ్చాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు ఆర్.జనార్ధన్,మొరిగాడి చంద్రశేఖర్,చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్,పద్మ సుదర్శన్,తుంగ కుమార్, పంగ రవి, కామిటికారి అశోక్,ఎం. డీ.సలీం,బాంబే రవి,నంద గంగేష్,జూకంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వర్గాలకు వరాలు పేదలకు బారాలుు నెల్లికంటి సత్యం. సిపిఐ జిల్లా కార్యదర్శి



మునుగోడు జులై 27 (నిజం చెబుతాం): కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు రాయితీ లు ఇస్తూ పేదలు విద్య వైద్యము ఎరువుల సబ్సిడీలు కోతలు విధిస్తూ పేదల సంక్షేమానికి కోతలు విధిస్తున్న ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు శనివారం రోజున సిపిఐ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ మండల కార్యదర్శులు ప్రజా సంఘాల సమావేశంలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ వికసిత్ భారత్ అనే నినాదం ఒక వైపు ఇస్తూ మరొకవైపు విద్య ఆరోగ్యము సాంఘిక సంక్షేమం ఎరువుల సబ్సిడీ ఉపాధి హామీనిబడ్జెట్లో కోతలు విధిస్తూ దేశంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషించే విధంగా బిజెపి పార్టీ పరిపాలన సాగిస్తా ఉన్నది తెలంగాణ రాష్ట్రానికి విభజన చట్టం లోని ఏ ఒక్క అంశాన్ని గాని పరిష్కారం చేయకుండా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతం కరువు కాటకాలతో ఉన్నటువంటి నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు గాని రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు గాని ఎలాంటి నిధులు ఇవ్వకుండా పక్షపాత వైఖరి అవలంబిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలనునెరవేర్చాలని రుణమాఫీని రేషన్ కార్డు ప్రామాణికంగా పాసుబుక్ ఉన్న రైతులందరికీ కూడా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మునుగోడు నియోజకవర్గంసాగు తాగు నిరందించే దిండి ఎత్తిపోతల పథకానికి పూర్తి చేయాలని భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలంటే డిమాండ్ చేశారు సిపిఐ గ్రామీణ స్థాయి నుండి కార్మిక రైతు పునాదిగా పార్టీ నిర్మించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు బి గాలయ్య మాజీ ఎంపిటిసి అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ రామలింగయ్య జి రామచంద్రన్ టి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శులు చాపల శీను నలపరాజు సతీష్ భిక్షం రెడ్డి. సూదనవైనా రమేష్. బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలి



జిల్లా మహిళా సాధికారత కేంద్ర మిషన్ కో-ఆర్డినేటర్-హర్ష

చౌటుప్పల్,జులై27 (నిజంచెపుతాం):

బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ హర్ష అన్నారు.జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా క్రీడా వస్తువులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవానితో కలిసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష మాట్లాడుతూ.. బాలికలు అన్ని రంగాలలో ముందు వుండాలని అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాలికలు విద్యలో రాణిస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కంది భవాని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష, భార్గవి,మనీషా, సుమలత,పుష్ప, పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు



యాదగిరిగుట్ట, జులై27 (నిజం చెపుతాం)యాదగిరిగుట్ట లో జూనియర్ సివిల్ జడ్జ్ కం ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించిన అనంతరం. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్, జస్టిస్ టి. వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ కె. సుజన స్వామివారి దర్శించుకున్నారు.అర్చకులు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రధాన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా. ఈవో భాస్కరరావు స్వామివారి చిత్రపటం అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.


# ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ బోనాల సంబరాలు



చౌటుప్పల్,జులై27 (నిజంచెపుతాం):

ప్రకృతి సమతుల్యతకు ప్రతీక అయిన ఆషాడ బోనాలను పురస్కరించుకొని త్రినిటీ విద్యాసంస్థలు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా బోనాల పండుగసంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యాసంస్థ ఇలాంటి తెలంగాణ సాంప్రదాయ పండుగలను నిర్వహించడం వలన విద్యార్థులకు ఆషాడ మాసంలో వచ్చే సూక్ష్మజీవుల వలన కలుగు ఇబ్బందులను నివారించడానికి పసుపు యాంటీబయోటిక్ గా వాడుతారని అది శరీరానికి రాసుకోవడం వలన సూక్ష్మజీవుల నిర్మూలన కలుగుతుందని, వేపాకు వాడడం వలన క్రిమి కీటకాలు నశిస్తాయని,ఊరి బయట ఉండే దేవత మూర్తులకు బోనం( అనగా పసుపు కలిపిన అన్నం) సమర్పించడం వలన ఆ అన్నాన్ని క్రిమి కీటకాలు ఆకర్షించి ఊరి బయటకు వెళ్తాయని నమ్మకంతో జరిగే పండుగలని సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రథమ పౌరురాలు,గాంధీ గ్లోబల్ మండల ప్రెసిడెంట్ వెన్ రెడ్డి సంధ్య,కార్పొరేటర్లు కాసర్ల మంజుల, అరుణ బాలకృష్ణ, విజయలక్ష్మి బాలరాజు,శ్రీధర్ బాబు, రామలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో డీజే బోనాల పాటలకు అనుగుణంగా ఆడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో బోనాలు ఎత్తుకొని అతి ఉత్సాహంగా 3000 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు ప్రారంభించి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రిశుడీ ని దర్శించుకున్న పుదుచ్చేరి హెూం శాఖ మంత్రి



యాదగిరిగుట్ట, జులై27 (నిజం చెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని పుదుచ్చేరి హెూం శాఖామంత్రి తిరు ఏ.నమశ్శివాయ శనివారం సాయంత్రం కుటుంబ సమేతంగా, మరియు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్వామివారిని దర్శించుకున్నారు.అర్చకులు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రధాన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా.ఈవో భాస్కరరావు స్వామివారి చిత్రపటం,అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయ పరిసరాలను పరిశీలించి యాదాద్రి ఆలయ క్షేత్రం అద్భుతంగా ఉందని అన్నారు.

# ఎంపీ,ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు



చౌటుప్పల్ మండల కేంద్రంలో సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి- బార్ అసోసియేషన్ సభ్యులు

చౌటుప్పల్,జులై27 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి మంజూరు కోసం

జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రికి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు రిప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికి ప్రభుత్వ నియమాలు, మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని,అన్ని శాఖల డివిజన్ కార్యాలయాలతో పాటు,రెవిన్యూ డివిజన్,మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కేంద్రాన్ని మినహాయిస్తే ఏకైక రెవిన్యూ డివిజన్ గా చౌటుప్పల్ ప్రాంతం ఉన్నదని,అన్ని కోర్టులు ఏర్పాటు చేసుకునే విధంగా ఇప్పటికే ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసి జ్యుడీషరీ పొజిషన్లో ఉన్నదని,ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే గుర్తుచేశారు. వీటితోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకి కావలసిన పెండింగ్ కేసులకు సంబంధించి చౌటుప్పల్ ప్రాంతంలోని ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే లా సెక్రెటరీకి ఫోన్ చేసి చౌటుప్పల్ సబ్ కోర్టు గురించి పరిశీలించమని ఆదేశించారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్,జనరల్ సెక్రెటరీ రాపోలు శ్రీను,కోశాధికారి పడమటి జైపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజులతో పాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ చెందిన 40 మంది అడ్వకేట్లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 27(నిజం చెపుతాం)

గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తు ప్రజల పైన చెరగని ముద్ర వేసి సాధారణ బదిలీలలో భాగంగా వేరే గ్రామానికి వెళ్ళుచున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ.శేఖర్ గారి సేవలు అభినందనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గత ఐదు సంవత్సరాలకు పైగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసే సాధారణ బదిలీపై వెళుతున్న ఏ.శేఖర్ గారిని సిపిఎం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ... పంచాయతీ కార్యదర్శి శేఖర్ రాజకీయాల కతీతంగా గ్రామ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషించాడని అన్నారు. గ్రామంలో ఉన్న మంచినీళ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, సీసీ రోడ్లు అన్ని వార్డులలో వేయడానికి అందించడానికి మంచి కృషి చేశారని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి ప్రయత్నించాడని, గ్రామాన్ని సుందరీకరణ చేయడంలో, పచ్చదనం పరిశుభ్రతగా ఉంచడానికి మంచి ప్రయత్నం చేశాడని అన్నారు. గ్రామపంచాయతీలో ఏ వ్యక్తికి పనిబడిన ఆప్యాయతగా తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించడంలో ముందు పీఠాన ఉన్నాడని తెలియజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైస గ్రామాభివృద్ధికి ఖర్చు చేయడంలో తమ పాత్ర గొప్పదని శేఖర్ రాజకీయాలకు తావివ్వకుండా ఉద్యోగ విధి నిర్వహణలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందించాడని ప్రతి పంచాయతీ కార్యదర్శి కూడా శేఖర్ గారి లాగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నర్సింహ కోరారు.ఇంకా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ,జక్కుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు వస్తున్న ఆదరణ చూడలేక హరీష్ రావు ఈ విధంగా మాటలు సరికాదు...?

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 27(నిజం చెపుతాం)

అసెంబ్లీ సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరిష్ రావు బడ్జెట్ పై ప్రజలను తప్పు ద్రోవ పట్టించే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ మాటలను తిప్పికొట్టారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య అసెంబ్లీలో మాట్లాడుతూ...పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి చేసిన వాగ్ధానాలు మరిచిపోయి పరిపాలన చేసిన మీరు ప్రజాపాలన పై,మంత్రుల పై హరీష్ రావు మాట్లాడటం సిగ్గు చేటుగా ఉందన్నారు.హరీష్ రావు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవలన్నారు. మీరు దళితుడిని సీఎంని చేస్తా అని చెప్పి చేయలేదన్నారు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తాఅనిచెప్పి ఇవ్వలేదన్నారు.రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు,మూడు ఎకరాల భూమి అని చెప్పి ఇవ్వలేదన్నారు.కానీ ఈ ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీల అమలు చేయడం చూసి జీర్ణించుకోలేక తెలంగాణ రాష్ట్ర మహిళల,ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి హరీష్ రావు మండుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడలేని ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ పడుకున్నాడని ప్రశ్నించారు.గ్రామంలో రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఆగం చేశారన్నారు.వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ వ్యవస్థను పూర్తిగా ఆగం చేసారని మండిపడ్డారు,ధరణి పేరుతో అనేక సమస్యలు తీసుకొనివచ్చారని తెలిపారు.చీల్చి చెండాడుతా అన్న మాజీ సీఎం ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.100సమస్యలతో ప్రజలు మా వద్దకు వస్తే అందులో సుమారు 90 సమస్యలు ధరణితో వచ్చిన సమస్యలెన్నారు.ప్రజాపాలన వచ్చిన తర్వాత రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసిన మీరు ఈరోజు బడ్జెట్ గురించి మాట్లాడం ఏంటి అని ప్రశ్నించారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ప్రతి ఒక్కరు చెట్ల నాటాలి



మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 27(నిజం చె పుతాం)

భువనగిరి పట్టణంలోని స్థానిక మీనా నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా తీసుకున్న వాన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చెట్ల నాటడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భువనగిరి పట్టణంలో దాదాపు 2 లక్షలు చెట్ల నాటడం తన లక్ష్యం అని తెలిపారు మరియు ప్రతి ఇంటింటికి పూల చెట్ల కూడ మున్సిపల్ ద్వారా అందజేస్తున్నాం అని తెలిపారు చెట్ల నాటడం కాదు ప్రతి ఒక్కరు దానిని కాపాడు కువాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ క్యారంకొండ వెంకటేష్, కూర వెంకటేష్,పోలిశెట్టి అనిల్,మున్సిపల్ సిబ్బంది పాల్గున్నారు

## ఎంబీసీలకు ప్రొటెక్షన్ యాక్టములు చేయాలి



తెలంగాణ మందుల కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మందుల రవి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 27(నిజం చెపుతాం)


సంచార జాతులకు ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని తెలంగాణ మందుల కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మందుల రవి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుక బడు తరగతులను చిన్నచూపు చూస్తూ అశ్రద్ధ చేస్తూ కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారు, అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కావున ప్రభుత్వం ఎంబీసీలకు ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు దేశ సంచారం చేస్తున్న సంచార జాతుల కు రేషన్ కార్డు లేని కారణంగా 6 గ్యారంటీల పథకాలు అమలు కావడం లేదని కావున రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అమలు చేయాలి అన్నారు. సంచార జాతులకు ప్రభుత్వం 15 ఎకరాల స్థలాన్ని కేటాయించి దరఖాస్తు చేసుకున్న ఎంబిసిలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలి అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవించారు నేడు కాంగ్రెస్ రాష్ట్ర బడ్జెట్ లో ఒక రూపాయి కేటాయించలేదని అన్నారు ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ రెండు శాతం రిజర్వేషన్ పూర్తి సబ్సిడీతో రుణాలు ఇస్తామని ప్రకటించింది కానీ ఇంతవరకు అమలు కాలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికల్లో వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన



నిజం చెపుతాం సూర్యాపేట:ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ %జ×% సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిది లోని %ూ+ఖీ% నర్సింగ్ కళాశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందం తో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారుసందర్భంగాసూర్యాపేట రూరల్ %జ×% సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ మరియు కాలేజ్ లో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, %ూువీ% కార్డ్ వివరాలు, %ుూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహనలి కల్పించారు ఈకార్యక్రమం లో %ూ+ఖీ% కాలేజీ ప్రిన్సిపల్ జ్ఞానప్రకాషమ్మ, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, మహిళా హెడ్ కానిస్టేబుల్ శివనాగపాని, కానిస్టేబుల్ ఉమామహేశ్వర్, హెూంగార్డుసైదులులికళాబృదం ఇంచార్జ్ యల్లయ్య, గోపి,గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యకు బడ్జెట్ పెంచాలని నిరసన ప్రదర్శన



సూర్యాపేట జూలై 27 నిజం చెపుతాం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు బడ్జెట్ లో 7.3 శాతం నిధులను కేటాయించడం విద్యాభిమానులను నిరాశకు గురిచేసిందని విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు రేపాక లింగయ్య, సుభాని,కిరణ్,ఎల్. భద్రయ్య,సి. హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు కొత్త బస్టాండ్ దగ్గర నిరసన ప్రదర్శనలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా విద్యా రంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాల కు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో సర్వీస్ పర్సన్ లను నియమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్ వెంకటేశ్వర్లు, ఎం. దశరథ రామారావు, పి. వీరన్న, కె యోగానంద్, పి. వెంకటేశ్వర్లు,సిద్ధిక్ పాషా,జి వెంకటేశ్వర్లు, క్రాంతికుమార్, చర్లపల్లి వెంకటయ్య,నర్సయ్య, కోటయ్య, కరీం, నాగేందర్ నాయక్, భరత్, సింహాద్రి, ఉమర్, జానయ్య, లాలయ్య, రవికుమార్, బిక్షం, నర్సయ్య, ఎం. వెంకన్న, మన్నూరు నాగన్న, %ంఎ% సైదులు, బాసిత్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు... లేనట్లేనా?



- ఉపాధ్యాయులకు షో కాజ్ నోటీస్ ఇవ్వడం పట్ల... విద్యార్థి సంఘం నాయకుల అసంతృప్తి
- పాఠశాలకు గురువు కావాలంటున్న... విద్యార్థులు

తుంగతుర్తి జులై 26 నిజం చెపుతాం

కలెక్టర్ గారు మీకు దండం పెడతాం... మాది అసలే మారుమూల తండా మా స్కూలుకు పంతులు రావడం లేదు. దీంతో మేము చదువుకు దూరం అవుతున్నాం అంటూ విద్యార్థులు కలెక్టర్ ను రెండు చేతులెత్తి వేడుకుంటున్నారు ఇది ఎక్కడో కాదు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని జేత్య తండా పరిస్థితి తండాకు వెళ్లి పరిశీలించగా పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఉన్న ఉపాధ్యాయుడు హాజరు కాకపోవడంతో విద్యార్థులు ఆడుకుంటున్న పరిస్థితి కనబడింది. ఈ ప్రారంభం నుండి నేటి వరకు విధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాజరు కావడం లేదు .దీంతో తండాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన లాభం లేదని దీంతో తమ పిల్లలు చదువుకు దూరం కావాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అప్పుడప్పుడు ఎంఈఓ కార్యాలయంలో ఉన్న సి ఆర్ పి ని పాఠశాలకు పంపిన అట్టి సిఆర్పి సెలవు పెడితే అంతే సంగతులు గత మూడు రోజుల నుండి సిఆర్పి సెలవులో ఉండగా ప్రత్యామ్నాయంగా మరొక ఉపాధ్యాయుడిని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గాని ఎంఈఓ గాని పంపకపోవడంతో విద్యార్థులు ఒక్కరే హాజరై చదువు సంధ్యలు లేక ఇంటికి వెళుతున్నారు . ఈ విషయాన్ని అధికారులకు విన్నవించిన ఉపాధ్యాయుడునీ నియమించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని తండావాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత దుమ్మా ఉపాధ్యాయుల హాజర్ రిజిస్టర్ పరిశీలించగా గడిచిన 15 రోజులుగా ఆబ్సెంట్ వేయడం జరిగింది. మండలంలో ఇప్పటికే కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల నుండి ఒకరిని తమ పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపి తమ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు....



పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పాఠశాల

## మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలి..



పెన్ పహాడ్ జూలై 28 నిజం చెపుతాం:

ప్రత్యేక తెలంగాణ సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, నేడు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న50 సంవత్సరాల నిండినతెలంగాణ ఉద్యమకారులకునెలకు 5000 రూపాయల ప్రత్యేక పెన్షన్ అందించాలని, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శనివారం నాడు ఆయన పెనపహాడ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా పొలిటికల్ జేఏసీగా ఏర్పడి వివిధ రంగాలలోని ఉద్యమకారులు, సకల జనుల సమ్మె ఏర్పాటు చేసిసబ్బండ వర్గాల వారిని ఉద్యమంలోకి తీసుకొచ్చి ధూమ్ ధామ్ కార్యక్రమాలతోఉద్యమాన్ని ఉరక లెత్తించిన అనేకమంది, నేడు వయోభారంతో, ఆర్థిక ఇబ్బందులతో, ఆరోగ్యపరమైన ఇబ్బందులతో సతమతమవుతున్నారని వారందరినీ రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని ఆయన అన్నారు. ఇటీవల జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లో నేటి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల మంది మా కుటుంబ సభ్యులే అని అన్నారని, ఆ నాలుగు కోట్ల మందిలో తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమంలో వస్తువులు బాసిన వారి కుటుంబాలు ఉన్నాయని పాలకులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు రావుల సత్యం, చిలక రాజు శ్రీను రావుల కృష్ణ గైగుళ్ళ శ్రీరాములు ఉన్నారు

## నో బ్యాగ్ డే-బాలసభ కార్యక్రమ నిర్వహణ




తుంగతుర్తి ప్రతినిధి జులై 27 నిజం చెపుతాం

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థుల నాయకత్వంలో బాలసభకు కమాండర్ గా–సభాధ్యక్షులుగాఐదవ తరగతి విద్యార్థిని గౌడి చర్ల ఆరాధ్య వ్యవహరించారు వారే నిర్వాహకులుగా బాలసభ నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో.. విద్యార్థిని విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలైన పాటలు పాడడం, ఉపన్యాసాలు, ఏకపాత్రాభినయం, నాటికలు, జోకులు, కథలు, పద్యాలు,గేయాలు,పొడుపు కథలు, అభినయ గేయాలు, సామెతలు చెప్పి ఆశ్చర్యపరిచారు.. క్విజ్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు, బాలసభ ద్వారా తాము పొందుతున్న ఆనందాన్ని అవకాశాలను తోటి విద్యార్థులతో సంతోషంగా పంచుకున్నారు, ఎలాంటి భయం లేకుండా వేదికపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య మాట్లాడుతూ ప్రతినెల నాలుగవ శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొనిబాలసభ కార్యక్రమం నిర్వహిస్తున్నామని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక కార్యక్రమాలను వెలికి తీయడానికి బాలసభ లాంటి వేదికలు ఎంతగానో తోడ్పడతాయని, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు, శిలోజురమాదేవి, అబ్బగాని మంజుల లు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



కోదాడ, జూలై 27 (నిజం చెపుతాం)

వాసవి వనిత క్లబ్ కోదాడ ఆధ్వర్యములో జిల్లా 104 ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్ అఫిషియల్ విసిట్ లో భాగంగా ఈరోజు కోదాడ ని సందర్శించి వనిత క్లబ్ కోదాడ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల నేతృత్వంలో నిర్దేశించిన కార్యక్రమాలు అన్నింటిలో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేయటం జరిగింది. ఈరోజు అధ్యక్షురాలు మంజుల పుట్టినరోజు కూడా కలిసి రావటంతో అందరు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.మొదటగా ముకుందాపురంలో గల ఇందిరా వృధాశ్రమముని సందర్శించి అక్కడ వున్న వృద్దులకు, అనాధలకు అన్నదానం మహిళలకు చీరలు పంపిణి చేయటం జరిగింది. అనంతరం ఆజాద్ నగర్ లో వున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు టిఫిన్ బాక్స్ లు, కంపాస్ బాక్స్ లు, నోట్ పుస్తకాలు, పళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తదుపరి ఉత్తమ్ పద్మావతి నగర్ లో వున్న మునిసిపల్ అర్బన్ పార్క్ లో పూల మొక్కలు, పండ్లమొక్కలు నాటడం జరిగింది. అనంతరం స్ఫూర్తి కిట్టి, వాసవి వనిత క్లబ్ కోదాడ కలిపి ఒక పేద విద్యార్థికి చదువు నిమిత్తం 5102 రూపాయలు నగదు సహాయం చేసి బీద విద్యార్థిని ప్రోత్సహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల, కార్యదర్శి వెంపటి నాగలక్ష్మి, కోశాధికారి వంగవీటి సుజాత, జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్, జిల్లా కార్యదర్శి పబ్బతి వేణుమాధవ్, జిల్లా కోశాధికారి కలకోట లక్ష్మయ్య, ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవీటి గురుమూర్తి, ఐపీసీ పబ్బా గీత, ఐపీసీ గారినే శ్రీనివాసరావు, ఐపీసీ చల్లా విజయశేకర్, డిఐ యాదా రాణి, డిఐ జగిని ప్రసాద్, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీనరసయ్య, జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్ బాబు, ఆర్ఎస్ పైడిమర్రి సతీష్, వంగవీటి నాగరాజు, గుండా ప్రవీణ్, ఓరుగంటి సత్యనారాయణ, వనిత క్లబ్ వైస్ ప్రెసిడెంట్ చీదెళ్ల కవిత, తోడుపునురి కృష్ణమూర్తి, హనుమాయమ్మ, మిట్టపల్లి హైమావతి, సుస్మిత, తోడుపునురి నీరజ, ఆంజనేయులు, బవిరిశెట్టి హరిశంకర్, సుజాత, వేమూరి శ్రీనివాసరావు, నిర్మల, వంగవీటి రమేష్, బిక్కుమళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట నుండి గంజాయిని తరిమి కొడుదాం




సూర్యపేట్ జూలై 27 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

ఇటీవల యువత అత్యంత వేగంగా గంజాయి మత్తుకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సూర్యాపేట నుండి గంజాయిని తరికొట్టాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మా ర్జున్ పిలుపునిచ్చారు .ఈరోజు తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన విద్యార్థి యువజన సమితి కార్యకర్తలను ద్దె శించి ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల రీత్యా విద్యార్థులు యువకులు, దుర్వ్యసనాలకు అలవాటు పడుతున్నారని వారికి గంజాయి వల్ల జరిగే ప్రమాదాన్ని వివరించి చెబుతూ చై తనవంతులు చేయాల్సిన బాధ్యత విద్యార్థి యువజన సంఘాలదేనని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కళాశాలలు ఎక్కువ మొత్తంలో ఉండడం వివిధ జిల్లాలకు కూడలిగా పట్టణం ఉండడంతో విద్యార్దులను టార్గెట్ చేస్తూ గంజాయి వ్యాపారులు అడ్డదారుల్లో సులువుగా విచ్చలవిడిగా గంజాయి రవాణా చేస్తున్నారని అన్నారు. ఒకవైపు పోలీస్ శాఖ మరొకవైపు సామాజిక ప్రజాస్వామిక విద్యార్థి యువజన సంఘాలు సమన్వయంతో గంజాయిని అరికట్టడానికికృషి చేయాల్సి ఉందని ఆయన అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరి %శీ% చు కొని ఆగస్టు 6వతేదీ నుండి గంజాయి కి వ్యతిరేఖంగా సెమీనార్ లు ,సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు . గంజాయి కి బానిసలు కావొద్దు అంటూ విద్యార్థి యువజన సమితి రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, పలువురు న్యాయవాదులు, డాక్టర్ లు , ప్రజాసంఘాల నాయకులు ధర్మార్జున్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ , తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తండు నాగరాజు , లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్లు వీరేష్ నాయక్, భాష బోయిన వేణు విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గాడు రాష్ట్రీయ విద్యార్థి సమితి రాష్ట్ర కన్వీనర్ సందీప్ గౌడ్ , ఎస్టీ సెల్ నాయకులు సతీష్ , లక్క పక్క నవీన్ యాకూబ్ రెడ్డి ,సతీష్ ,చందు, మురళి ఇట్టా ట్టమల్ల శ్రీనివాస్ మంగు నాయక్ లోకేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వము స్పందించాలి......ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్




సూర్యాపేట. జులై 27 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

రాజస్థాన్ రాష్ట్ర తరహాలో తెలంగాణలో కూడా ఆటో డ్రైవర్స్, క్యాబ్ డ్రైవర్స్ స్విగ్గి,జొమాటో కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో ద్వారా తెలియచేసిందని కానీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా దాని ఊసు ఎక్కడ లేదని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎం రాంబాబు విమర్శించారు. శనివారం నాడు స్థానిక సీఐటీయు జిల్లా కార్యాలయం లో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ జిల్లా కమిటీ సమావేశం సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు లలో మహిళలకు ఉచిత ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం కల్పించటం వలన ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయినారని, వారికి నెలవారీగా ఆర్థిక సహకారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు తెలియజేసిందని కానీ బడ్జెట్ లో ఆటో కార్మికుల ప్రస్తావన లేదన్నారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సంక్షేమ బోర్డు గురించి రవాణా కార్మికులు సుదీర్ఘ కాలంగా పోరాటాలు చేస్తున్నారని గత ప్రభుత్వం పరిష్కారం చేయలేదు నేటి ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచన చేయక పోవటం బాధకరమని అన్నారు. ఆర్టీసీ లో పెరుగుతున్న ప్రయాణికుల అవసరాల మేరకు బస్సుల సంఖ్య పెంచాలని, సిబ్బంది నియామకం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ కార్మికులపై పని భారాలను తగ్గించి, 2013సంవత్సరం వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రవాణా కార్మికులపై కేంద్ర ప్రభుత్వము తీసుక వచ్చిన శిక్షలు పెంచటం, జరిమానాలు వంటి పలు చట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా చూడాలని కోరారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మిక వర్గం ఐక్యం కావాలని అన్నారు.సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు యస్.డబ్ల్యూ యఫ్ సూర్యాపేట డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మణ్,డేవిడ్, కిషోర్, సతీష్, లింగయ్య, రాజు, సత్యనారాయణ, సలీమ్, జానీ సంతోష్, వెంకటేశ్వర్లు, లక్మయ్య వెంకట రెడ్డి, రాజారత్నం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహనా కార్యక్రమం




సూర్యాపేట్ జులై 27 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో %ఋూూ% వారితో కలిసి శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల యాజమాన్యం సహకారంతో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకి మహిళా చట్టలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా చీఫ్ లీగల్ సర్వీస్ అథారిటీ వసంత సత్యనారాయణ పిళ్ళై మాట్లాడుతూ కొత్తగా వచ్చిన చట్టలలో మహిళా చట్టాల యొక్క ప్రాముఖ్యత మరియు వాటి తీవ్రత తెలియచేయడం జరిగింది అదేవిదంగా డ్రగ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలు పెరుగుతున్నందున సెల్ ఫోన్ వినియోగం పట్ల జాగ్రత్త వహించాలని బండిపై త్రిబుల్ రైడింగ్ నేరమని అలా నడిపడం చట్టరీత్యా నేరమని తెలిపారు వాటితో పాటు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటి యొక్క సేవలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వెంకటరత్నం వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు షీ టీం ఎస్ఐ నీలామా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వాణి పెండెం సీనియర్ అడ్వాకెట్ ధావుల వీరప్రసాద్ భరోసా లీగల్ కౌన్సిలర్ జ్యోతి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్ సఖి హేమలత ఫైనాన్సియల్ లీటరసి తేజస్విని సఖి సుజాత భవ్య కళాశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ ఏర్పాటు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు



చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జూలై 27 (నిజంచెవుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి కృతజ్ఞతలు ధోనూరు జైపాల్ రెడ్డి.సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి 33/11 కెవి,విద్యుత్ ఉపకేంద్రం సబ్ స్టేషన్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.సబ్ స్టేషన్ ఏర్పాటుతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ పోరం మండల మాజీ అధ్యక్షుడు దోనూరి జైపాల్ రెడ్డి,విద్యుత్ శాఖకు,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చిమిర్యాల,గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు బస్సు పునరుద్ధరణ ఎప్పుడో....?

పెన్ పహాడ్ జూలై 28 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాలకు గత 20 సంవత్సరాల నుండి నడిచిన బస్సు ఏమైనట్టు? అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజల కాలేజీ విద్యార్థుల ప్రయాణికుల ఆవేదన చెందుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ప్రయాణికులు కాలేజీ విద్యార్థులు ఎదురుచూస్తున్నట్లు బస్సు పునర్ధరణ ఎప్పుడు చేస్తారు అని మారుమూల గ్రామాల ప్రజలు విద్యార్థులు యువకులు కొండంత ఆశతో చూస్తున్నారు గత%శీ%లో ఏళ్ల తరబడి మండలంలోని మారుమూల ప్రాంతాలకు మూడుసార్లు నాలుగుసార్లు పల్లె బస్సులు వచ్చేవి దీంతో సులువుగా ప్రయాణికులు చీదల్ల నుండి సూర్యాపేటకు లింగాల నుండి సూర్యాపేటకు దోస పహాడ్ నుండి సూర్యాపేటకు ఇలా వివిధ పల్లెల నుండి సులువుగా ప్రయాణం చేసి తమ పనులను తీర్చుకొని మారుమూల ప్రాంతాల నుండి పట్టణాలకు సులువుగా వచ్చేదని .కొంత మంది ప్రయాణికులు తెలుపుతున్నారు, తమ పనులు నిమిత్తం వెళ్లేవారు ఈ బస్సులు రోజుకు మూడుసార్లు రాకపోకలను కొనసాగించడంతో ప్రయాణికులు సులువుగా తమ ఇండ్లకు చేరుకునే వారిని కొంతమంది ప్రయాణికులు



వాపోతున్నారు. మండలంలో వివిధ గ్రామాల ప్రజలు పల్లెలకు బస్సు రావడం వలన సులువుగా తమ పనులు ఉన్నవారు సులువుగా వెళ్లేవారు పల్లెల్లోకి బస్సులు పూర్తిగా రాకపోవడం వలన రోజువారీగా జిల్లా కేంద్రానికి వెళ్లేవారు సకాలంలో బస్సు లేక ప్రైవేటు ఆటోలను ఆశ్రయించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో బస్సులను పునరుద్ధరణ చేసినట్లయితే సకాలంలో కళాశాలకు వెళ్లే విద్యార్థులు సమయానికి వెళ్ళవచ్చునని తమ అభిప్రాయాన్ని తెలుపుతున్నారు అలాగే పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లే వారికి కూడా బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు .కానీ కరోనా సమయములో కొన్ని రోజులు నడిచిన తర్వాత బస్సు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు అయోమయాన్ని గురి అయ్యారని దీంతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణించడానికి వీలు లేకుండా పోయిందని చాలామంది ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలుస్తుంది తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమక పడుతున్నట్లు ప్రయాణికుల ఆవేదన మండలంలో వివిధ గ్రామాల నుండి విద్యార్థులు పై చదువుల ఇంటర్మీడియట్ మండల కేంద్రంలో లేకపోవడంతో సూర్యాపేట వెళ్లి తిరిగి కాలేజీ ముగించుకొని వచ్చే విద్యార్థులకు సాయంత్రం కాలం కావడం వలన బస్సులు లేకపోవడం వలన భయభ్రాంతులకు గురి అవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా మండలంలోని పల్లెలకు వచ్చే బస్సులను పునరుద్ధరణ చేయగలరని గ్రామాల ప్రజలు కోరుతున్నారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు పల్లెలకు బస్సు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

## ఏఐటీయూసీ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలి




ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు జన శ్రీనివాస్

హుజూర్నగర్ జూలై 27 (నిజం చెవుతాం)

హుజూర్ నగర్ పట్టణం లోని సిపిఐ కార్యలయం లో శనివారం ఏఐటియుసి మండల కమిటీ సమావేశం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడుతూ ఈనెల 29వ ఏఐటీయూసీ జిల్లా విస్తృతకౌన్సిల్ సమావేశం కోదాడ ఏఐటీయూసీ ఆఫీస్ లో జరుగుతున్నది కావున అన్ని ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి భవన నిర్మాణం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, తంబు సిస్టము తొలగించి పాత పద్ధతు లో భవన నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలన్నారు . 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి 6000 రూపాయలు పింఛను సౌకర్యం కల్పించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసి అర్హులైన పేద ,మధ్య తరగతి కుటుంబాలకు రేషన్ కార్డులు ఇల్లు ఇళ్ల స్థలాలు కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జట్టి ప్రసాద్, దగ్గుపాటి సత్యానందం, బెజ్జం రమేష్, బాణావతి సైదులు, జక్కుల మల్లయ్య, ముడుసు పాపారావు, ములకలపల్లి నరసింహారావు, జక్కుల రమణ, బెజ్జం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



సూర్యాపేట్ జులై 27 నిజం చెపుతాం న్యూస్ :

ధరణి దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్..

శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సమావేశం మందిరం నందు పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు తాసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధ మాడ్యుల్స్ లో దాఖలైన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని సంబంధిత ఆర్డీవోలకు, తాసిల్దార్లకు కలెక్టర్ సూచించారు. రెండు వారాలలో పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. కోర్టు కేసులు, లోకాయుక్త కేసులో ఉన్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి,జిల్లా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిశీలించి శాఖల వారీగా పరిష్కరించాలన్నారు మండలాల వారిగా ధరణి దరఖాస్తుల పెండింగు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ధరణి ధరణి దరఖాస్తులను పరిశీలించకుండా తిరస్కరించవద్దని కలెక్టర్ తెలిపారు తిరస్కరణకు గల కారణాలు కూడా దరఖాస్తుదారునికి తెలపాలని కలెక్టర్ సూచించారు రెవెన్యూ డివిజన్ల వారీగా గ్రామాలలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా వాహనాలను సీజ్ చేసి ఆర్డిఓ ద్వారా జిల్లా కలెక్టర్కు నివేదిక పంపాలని తాసిల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి ఎస్ లత,ఆర్డీవో లు%ఎష్ట్ర%. సూర్యనారాయణ, %ణ%. శ్రీనివాస్లు, వేణు మాధవ్ రావు, శ్యామ్ సుందర్ రేడ్డి,ఆంజనేయులు,, సంఘమిత్ర, హేమమాలి,తాసిల్దరులు,ఆధికారులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలి




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై యాదవేందర్ రెడ్డిలి

మోతే మండలం జూలై 28 నిజం చెపుతాం:

మానవ అక్రమ రవాణా చేయడం నేరమని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు శుక్రవారంమానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై యాదవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను బెదిరించడం, బలవంతం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం ,మోసం చేయడం, అపహరించడం ,అక్రమ రవాణా కొరకు ప్రేరేపించడం చేస్తే చట్ట ప్రకారం నేరమని ఇలాంటప్పుడు చైల్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 100,1098,112, సంప్రదించాలని కోరారు, ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరమని, దీనినీ అరికట్టడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పిల్లలను అక్రమ రవాణా చేయడం ద్వారా వ్యభిచార వృత్తులకు పిల్లలను దించడం, చట్టపరమైన నేరమని ,పిల్లలు పనిలో కాదు బల్లో ఉండాలని, కోరారు. వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి సి డి ఓ పూలన్, తాసిల్దార్ సంఘమిత్ర, పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఎయిడ్ సంస్థ బాధ్యులు అంజలి, ఎలంధర్, ఏఎన్ఎం పద్మకుమారి, అంగన్వాడి కార్యకర్తలు పార్వతి, పద్మ , ఆశ కార్యకర్త, లక్ష్మి పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ లో మహిళల సంక్షేమపై వివక్ష : భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన



చింతలపాలెం, జులై 27(నిజం చెబుతాం) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మహిళల సంక్షేమపై వివక్ష చూపారని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలో భీమిశెట్టి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సమాఖ్య మండల విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని కౌన్సిల్ ను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రంలో మహిళలకు బడ్జెట్లో వివచిత కనిపిస్తుందని, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మహిళా అయినా మహిళలకు ఏ విధంగా ఉపయోగపడలా బడ్జెట్ కేటాయించలేదని, ఆమె పెట్టిన బడ్జెట్లో కార్మిక వర్గానికి మహిళా వర్గానికి కానీ చిన్న పరిశ్రమలకు కూడా న్యాయం జరగని బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ సమాజంలో సగంభాగం కలిగిన మహిళలు భాగస్వాములుగా ఉన్నారు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఆర్థికంగా చైతన్యవంతం చేస్తాము అని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. ప్రచారం చేసి ప్రభుత్వంలోకి, మహిళలకు ఇవ్వవలసిన ప్రాధాన్యత బడ్జెట్లో లేదు వెనుకబడ్డ తరగతులకు కార్మిక వర్గానికి సామాన్య ప్రజలకు విద్య వైద్యం మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సంఘం వడ్డీ లేని రుణాలను ఇచ్చి మహిళలకు ఆర్థిక స్థితిగతులను ఏర్పడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కేసులను ఆరు నెలలలో తీర్పు నివ్వాలని నిందితులకు సరిహని శిక్షణ వేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసు వారు మహిళల కేసులను నిర్లక్ష్యం వహించవద్దని మహిళలకు రక్షణ కల్పించే విధంగా కేసులను ఎఫ్ఐఆర్ చేయాలని, మహిళలకు రక్షణ కల్పించే విధంగా రాష్ట్ర పోలీసుల డిపార్ట్మెంట్ ని భారతజాత్య మహిళా సమాఖ్య డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ, మండల కమిటీ వాడకప్పుల లక్ష్మి, కళావతి, చింతలపాలెం మండల కమిటీ ఉపాధ్యక్షురాలు తేరోజమ్మ, లక్ష్మి, వీరమ్మ, అచ్చమ్మ, బుజ్జమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొని అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి మండల కార్యదర్శి సిపిఐ రవి పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## విద్యార్థులకు హెల్త్ చెకప్, సీజనల్ వ్యాధుల పై విద్యార్థులకు అవగాహన



అచంపేట్ ప్రతినిధి సిద్ధిక్ జులై 27 (నిజం చెపుతాం ):- అచ్చంపేట పట్టణంలోని బాలసదన్ అర్ఫన్ ఆశ్రమ పాఠశాలను అచ్చంపేట ఏరియా ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో డా. కీర్తన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు చేసి వారికి ఐరన్,ఫోలిక్ యాసిడ్,బి కాంప్లెక్స్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే సీజనల్ వ్యాధుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నరేష్,ఏఎన్ఎం పద్మ,హెల్త్ అసిస్టెంట్ హనుమంతు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్రంలో సుందరీకరణ రోడ్లను పార్కింగ్ గా వినియోగించుకుంటున్న షాప్ యజమానులు



**- రోడ్లపై విస్తారంగా బండ్లు,ఆటోలు, డబ్బాలు, పట్టించుకోని అధికారులు.**

**- ఆక్రమణలకు వత్తాసు పలుకుతూ జేబులు నింపుకుంటున్న కొందరు ప్రజాప్రతినిధులు.**

**- ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు, వాహనదారులు.**

**- వెంటనే చర్యలు తీసుకోని సవరించాలని డిమాండ్ చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక.**

వనపర్తి బ్యూరో 27 జూలై (నిజం న్యూస్ ) : వనపర్తి పట్టణ కేంద్రంలో గత కౌన్సిల్ సమావేశంలో లో కొన్ని రోడ్లను సెలెక్ట్ చేసి సుందరీకరణ పేరుతో అభివృద్ధి చేయాలని 20 కోట్లు బ్యాంక్ అప్పుగా తీసుకున్న మున్సిపాలిటీ. జిల్లా కేంద్రానికి వచ్చిన పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ అట్టహాసంగా ప్రారంభించేసి వెళ్లారు, అయితే వాటి పేరుపై రాజీవ్ చౌక్ నుండి డిపో వరకు, బస్టాండ్ పక్క నుండి సివి రామన్ కాలేజ్ వరకు రోడ్లు మాత్రమే వేయడం జరిగింది. అయినా 60 ఫీట్ లో 40 ఫీట్ల రోడ్లను వేశారని ప్రజలు సంతోషపడ్డారు. కానీ ఇప్పుడు చూస్తే ఆ రోడ్ల లో ప్రజలు కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పార్కింగ్ స్పాటు గా ఆక్రమించుకున్నారు కొందరు షాప్ యజమానులు,బహుళ అంతస్తుల కు ట్రాన్స్ ఫారంలు, మరికొందరు తమ షాప్ లో పెట్టే సామాన్లు మొత్తం రోడ్డుపైనే పెట్టి ఆక్రమించారు. కొందరు ప్రజాప్రతినిధులు డబ్బులు తీసుకుని డబ్బాలను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేయించారు. బహుళ అంతస్తులలో షాపింగ్ మాల్ , హాస్పిటల్, పెద్ద పెద్ద షాపులకు పార్కింగ్ ప్లేస్ లేకుండానే అనుమతి ఇవ్వడంతో రోడ్లపైనే ఆటోలు బండ్లు టూ వీలర్స్ పెట్టడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కమిషనర్ ఇతర అధికారులకు ఫోన్ చేస్తే పట్టించుకోవడం లేదు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లతో కొందరు డబ్బాలతో డైరెక్ట్ గా డబ్బులు తీసుకుంటున్నారని అపవాదు కూడా ఉంది. దీన్ని పూర్తిగా పరిశీలించి వనపర్తి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. వనపర్తి లో కొందరు ప్రజాప్రతినిధులు పూర్తిగా వీటిపైనే సంపాదిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొందరు బ్రోకర్లు ఒక జట్టుగా తయారై వనపర్తిలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ మేమే అంతా అనుకుంటూ చెప్పుకుంటూ తిరుగుతూ, వీటి వెనుక ఉన్నారు. పాలిటెక్నిక్ ఎదురుగా ఒకవైపు రోడ్డు వెడల్పు 40 చేశారు ఇంకోవైపు 40 ఫీట్లు చేయకుండా 34 ఫీట్లకే చేసారు ఆ స్థలంలోనే మళ్లీ పార్కింగ్ పేరుతో వెహికల్స్ నిలబెడితే రోడ్డు మొత్తం 20 ఫీట్ల గాని ఉంది. అక్కడ కొందరు రాజకీయ నాయకుల కోసం విడిచి పెట్టారనీ ప్రజలు చర్చించుకుంటున్నారు .

## మౌలిక సదుపాయాల కల్పనలో చిల్కానగర్ డివిజన్ నెంబర్ వన్ : కార్పొరేటర్ బన్నాల

**- అలుపెరగని కార్పొరేటర్ అంతులేని అభివృద్ధి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూలై 27,( నిజం న్యూస్ )చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ రాజ్ కుమార్ డి ఈ అఖిల్ రెడ్డి తో కలిసి చిల్కానగర్ డివిజన్ లోని గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం నుంచి మల్లికార్జున్ నగర్ వరకు వేసే సిసి రోడ్డు పనులను పర్యవేక్షించడం జరిగింది,అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక సదుపాయాలకు పెద్దపీటం వేస్తున్నామనిఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ ని అభివృద్ధి చేస్తున్నామని సీవరేజ్ పైప్ లైన్లు పూర్తిచేసిన వెంటనే నూతన మంచినీళ్ల పైప్ లైన్లు వేయడం అనంతరం సిసి రోడ్లతో అన్ని వీధులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, సందేపల్లి శ్రీనివాస్ ,బాలేందర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, కుమార్ నర్సింగ్ నేత,బంటి గౌడ్, పాండు, బస్తీ వాసులు అనంతరెడ్డి, సంధ్య రాణి, విజయలక్ష్మి, రమ ,ఆండాలు, లావణ్య ,మున్ని కుమారి ,పూజ, శ్రీనివాస్, ఐలమ్మ మొదలగు వారు పాల్గొన్నారు

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 27 (నిజం న్యూస్) మైనారిటీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. నారాయణపేట పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలుర, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల బాలురను జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఎంఏ రషీద్ శనివారం ఆకస్మికంగా సందర్శించి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంఏ రషీద్ పాఠశాల, కళాశాలలో తరగతులను వేర్వేరుగా పరిశీలించి విద్యకు సంబంధించి విద్యార్థుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం పెద్దఎత్తున మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పిందని, కష్టపడి చదివి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు తెచ్చిపెట్టాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే వారికి అవసరమైన సూచనలు కూడా ఇచ్చారు. అనంతరం జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి పాఠశాల, కళాశాలలోని వంట గదులు, గోదాములను పరిశీలించి వార్డెన్‌కు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పాఠశాల, కళాశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ రెడ్డి, పాఠశాల, కళాశాల వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 27 ( నిజం న్యూస్) భూసేకరణ కార్యాలయ అధికారులు,నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో ఆమె సమీక్ష జరిపారు. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం -1 కింద 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన డబ్బులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని, ప్రస్తుతం ఆ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. మిగతా పెండింగ్ లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు. ప్రయదర్శిని జూరాల ప్రాజెక్టుకు సంబంధించిన పునరావాస కేంద్రాల ప్రాంతాలైన మక్తల్ మండలంలోని అనుగొండ లో భూసేకరణ ఇంతవరకు పూర్తయిందని? ఇప్పుడు అక్కడ జరుగుతున్న ప్లాంటింగ్ పనులు ఏ దశలో ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అయితే అనుగొండ అనుబంధ గ్రామాలైన అంకెన్ పల్లి, ధాదన్ పల్లి భూసేకరణ కు సంబ%శీ%దించిన పనులు డిక్లరేషన్ ఆఫ్ నోటిఫికేషన్ ( డీ ఎన్) దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. కాగా పునరావాస గ్రామలలో ఇళ్ళు కట్టుకున్న వాళ్ళకే డబ్బులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ కు సంబంధించిన దస్త్రాలు ( ఫైల్స్) అన్నింటినీ జాగ్రత్త గా భద్ర పర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించగా, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్పందిస్తూ భూసేకరణ కార్యాలయం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉండేదని, నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఇక్కడికి మార్చడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ డీ ఎస్ ఈ బాలరాజు, నారాయణ పేట, మక్తల్ ఈ ఈ లు బ్రహ్మానంద, సంజీవప్రసాద్ పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ నృత్య అకాడమీ గురువు ప్రత్యుష శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. స్వరపల్లవి, వినాయక కౌతం, జతిస్వరం, భజమానస, గణపతి కీర్తనం మొదలైన అంశాలను నిత్య, హంసిక, అక్షిత, సాత్విక, నేహా , హాసిని, సాన్విక మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.




## శిల్కనగరంలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27, ( నిజం న్యూస్ ) చిల్కానగర్ బిజెవైయం అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో చిల్కానగర్ లో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు గోనె శ్రీకాంత్, ఆఖండ భారత రక్షణ రంగంలో అద్భుత విజయాలు సాధించిన శాస్త్రవేత్త మహోన్నత వ్యక్తి జీవితాంతం దేశం కోసం తపించిన దేశభక్తుడు కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అంటూ విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి, భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని పిలుపు ఇచ్చిన స్వప్నికుడు నిజాయితీకి ప్రతిరూపం అగ్ర దేశాలు అబ్దుల్ కలాం ను తమ దేశంలో పనిచేస్తే మీరుకోరినంత జీతం ఇస్తామని చెప్పితే కలాం మాత్రం కేవలం నేను భారతదేశం కోసం నా మేధస్సును భరతమాత కోసం మాత్రమే వినియోగిస్తున్నాని దేశంకోసం నేను ఏమి ఆశించకుండా పనిచేస్తున్నాని అబ్దుల్ కలాం చెప్పిన మాటలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మన చదవు, విజ్ఞానం దేశంకోసం వినియోగించాలని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి, భద్ర అశ్వన్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, నాంపల్లి అశోక్ ప్రజాపతి సోషల్ మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన గురుకుల విద్యార్థి మృతి



మెట్ పల్లి 27 (నిజం చెపుతా%శీ%) న్యూస్ అస్వస్థతకు గురై గురుకుల విద్యార్థి మృతిజగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో 8వ తరగతి విద్యార్థి గణాధిత్య(13) అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే సిబ్బంది ఆసుపత్రి తరలిస్తుండగా విద్యార్థి మృతి చెందాడు. మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని బాలుడి బంధువులు ఆరోపించారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో మహేశ్, లావణ్య దంపతులు విలపించిన తీరు అందరినీ కలిచివేసింది.

## ఉప్పల్ రాఘవేంద్ర కాలనీ నూతన కమిటీ ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్)శనివారం రాఘవేంద్ర కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బంధారం రాజు గౌడ్, నూకల ప్రభాకర్ సెక్రెటరీగా, వైస్ ప్రెసిడెంట్ గా మొగిలిపురం అభినయ్, బజార్ కిరీటి గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాఘవేంద్ర కాలనీ సలహాదారులుగా పంజాల జైహింద్ గౌడ్, మారోజు సత్యనారాయణ చారి, నరసింహ చారి, జే ప్రవీణ్ రెడ్డి, రవీందర్, రాఘవేంద్ర కాలనీ ట్రెజరర్ గా పాలడుగు సంతోష్ ఎన్నిక కాబడ్డారు, గత 12 సంవత్సరాలుగా బొంగు రమేష్ గౌడ్ రాఘవేంద్ర కాలనీ కి చేసిన సేవలు మరువలేనివి వారికి కాలనీ సభ్యులందరూ అభినందలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షులు బంధారం రాజు గౌడ్ కి కాలనీ సభ్యులందరూ సహకరించి. కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరుచున్నాము.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, నరహరి, సముద్రాల ఆంజనేయులు, విగ్నేశ్వర్ రెడ్డి, దశరథ్, లోకేష్తదితరులు పాల్గొన్నారు,

## సీ. పీ. ఆర్ నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 27, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం నుండి కాపాడేందుకు ఎంతగానో ఉపకరించే సీపీఆర్ నిర్వహణ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ను విజయవంతం చెయ్యగలరని మనవి



కల్వకుర్తి తలకొండపల్లి జూలై 27 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని కుట్ర చౌరస్తా వద్ద వచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ మాట్లాడుతూ కల్వకుర్తి గడ్డ పై మొదటిసారి సీఎం హోదాలో అడుగుపెడుతున్న మన ప్రాంతపు ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎనుముల. రేవంత్ రెడ్డి కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ.శే.సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని కొట్ర జంక్షన్ లో ఏర్పాటుచేసిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం - సుస్వాగతం తెలియజేస్తూ భారీ ఎత్తున కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## యూనివర్సిటీలో పోటీ పరీక్షల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 27, (నిజం చెబుతాం):- తెలంగాణ యూనివర్సిటీలోని లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు బి. ఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను శనివారం అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ బి. ఎన్ రావు చేతుల మీదుగా పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య అనేది చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. మానవ వనరులు దేశ సంపద చదువుకున్న యువత దేశానికి ఉన్న మానవ వనరులు అని అన్నారు.

## వైద్యశాఖ పనితీరుపై సమీక్షించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 27 (నిజం న్యూస్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ మయాంక్ మిథల్, ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల లతో కలిసి సమీక్ష జరిపారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వైద్య సేవలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పిహెచ్ సీ, యూ హెచ్ సీ, సివిల్ ఆసుపత్రులలో అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా. సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆసుపత్రి సూపరింటిండెంట్ డా. రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోండి



అల్లాదుర్గం జూలై 27(నిజం చెపుతాం)అల్లాదుర్గం. వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించే ఆస్కారం ఉంటుందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జెడ్పి సీఈవో ఎల్లయ్య అధికారులకు ఆదేశించారు. శనివారం అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని దీనివల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వచ్చే అవకాశాలు ఉంటాయని అవగాహన కల్పిస్తూ చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు చూసుకోవాలని అధికారులు . కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ముసలాపూర్ లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెల్లయ్య నాయక్ కు ఘనంగా ఆత్మీయ సన్మాన సమ్మేళనం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,జూలై 27,( నిజం న్యూస్) 28 జూలై ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఏ ఐ సి సి ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్, టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా నియామకం అయిన తరువాత మొట్టమొదటి సారిగా మహబూబాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా వారికి స్థానిక మహబూబాబాద్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిర ఆవరణలో ఘనంగా ఆత్మీయ సన్మాన సమ్మేళనం జరుగుతుంది. ఈ సన్మాన సభకు అధ్యక్షులుగా జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , ముఖ్య అతిథులుగ, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ , మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు పోరిక బలరాం నాయక్ , డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ విచ్చేస్తున్నారు ,కావున మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శుల కార్యవర్గ సభ్యులు ,మహబూబాబాద్ మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంగాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మహిళ ,రైతు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి ,అధ్యక్షా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ ,జడ్పిటిసి సభ్యులు ,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్లు, వార్డు నంబర్లు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, విద్యార్థి మేధావి సంఘాలు,బెల్లయ్య నాయక్ అభిమానులు, వివిధ కుల సంఘాల పెద్దలు, పాల్గొని ఈ సన్మాన సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

# పట్టణంలో కుక్కల నియంత్రణ కొరకు కలెక్టర్కు విజ్ఞాపన



**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్, పాల్వాయి రామ్మోహన్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్)మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని కుక్కల నియంత్రణ కొరకు శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి వినతి పత్రం సమర్పించిన.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న .మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఇటీవల కాలంలో కుక్కల బెడద వలన ప్రజలపై, చిన్న పిల్లలపై దాడుల వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్న దృష్ట్యా పురపాలక సంఘం తరుపు నుండి యానిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా కుక్కల పెంపుదల నియంత్రణ చేయడం జరుగుతున్నది అయినప్పటికీ తిరిగి వాటిని తీసుకువచ్చిన ప్రాంతాల్లో విడిచిపెట్టడం జరుగుతుంది కావున కుక్కల వలన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కుక్కలకు ఒక ప్రాంతంలో ఆవాసం ఏర్పాటు చేసి పట్టణంలో వేస్టేజ్ ఫుడ్ ను అందించి పట్టణం నుండి వాటిని పూర్తిగా అక్కడికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ వెటర్నరీ అధికారులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దండెబోయిన బుజ్జి వెంకన్న గారు, భూక్య శ్రీను , డౌలాగర్ శంకర్ , కోడి శ్రీనివాస్ , అంబాల శివకుమార్ , భూక్య రవి , తదితరులు ఉన్నారు.

# సైబర్ క్రైమ్,ఆన్ లైన్ మోసాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు



**- టౌన్ సిఐ దేవేందర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్)ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ అన్నారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు అంశాలపై శనివారం శ్రీచైతన్య పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ అరుణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ దేవేందర్ మాట్లాడుతూ, మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కోసమే షీ టీం ఉన్నాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్నెస్తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత రక్షణ,100 డైల్ , సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల పై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ అరుణ, పోలీస్ సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలు , సైబర్ క్రైమ్స్,మూఢనమ్మకాలు ,బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు

**- అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 27, ( నిజం న్యూస్)మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆదేశానుసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో నూతన చట్టలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది.చిన్న గూడూరు ఎస్ఐ ఝాన్సీ షీ టీం ఎస్సై సునంద, జిల్లా కళాజాత బృందంతో కలిసి అవగాహన కల్పించడం జరిగింది .నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో దయల్100,షీ టీమ్నెంబరుకుసంప్రదించాలని .ఆడవాళ్ళుఒంటరిగాప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టిబి సేఫ్ ఆప్,( ట్రావెల్స్ సేఫ్ ) ను ప్రతి ఒక్కమహిళఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలనితెలియపర్చనైనది.షీ టీం నుసంప్రదించడానికి క్యూ,ఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని, అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని, షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కళాజాత బృందం సభ్యులు రాజు సతీష్ ,జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం రవికుమార్ మరియు వారి అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్ పార్వతి,భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చేయి




కురవి,నిజంచెపుతాం,జూలై, 27: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగులకు మొండి చేయి చూపాయని వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా ప్రభుత్వాలను విమర్శించారు.శనివారం నాడు కురవి మండలం కేంద్రంలోని సంఘం సమావేశం కందిపాటి ఉమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఖాజా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారం దామాషా పద్ధతిలో ఐదు శాతం నిధులు కేటాయించాలని కానీ ప్రభుత్వాలు మాత్రం నయా పైసా పెంచలేదని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వికలాంగులకు ఎన్నికల్లో 6000 రూపాయలు ఇస్తామని చెప్పి మేనిఫెస్టో ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వాలు అమలు చేయడం లో విఫ్లమయ్యాయని వారు విమర్శించారు.బడ్జెట్ని పెంచకపోవడం వల్ల పెన్షన్లు ఇవ్వకపోవడంతో వికలాంగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వికలాంగులకు 5 శాతం బడ్జెట్లో కేటాయించి ప్రభుత్వాలు ఇస్తానన్న 6000 రూపాయలు తక్షణమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కర్నాటి మల్లిఖార్జున్,బత్తిని వెంకన్న,ముత్తినేని సీతారామయ్య,కందిపాటి శ్రీనివాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ కోల్ట్స్ . పెట్రో కార్స్, డయల్ 100 గురించి వీడియో కాన్ఫరెన్స్



**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూ లై 27, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ ఐపిఎస్ అన్ని జిల్లాల ఎస్పి లతో డైల్ 100 గురుంచి ఆన్లైన్ ద్వారా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.డయల్ 100 సర్వీసెస్..బ్లూ కోల్ట్స్, పెట్రోకార్స్ గురించి. ప్రజలు వినియోగం, తద్వారా ప్రజలకు అందుబాటులో ఉండటం,త్వరితగతిలో ప్రజలకు న్యాయం చేయగలగటం గురించి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, పీసీఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఇటుక బట్టిలు,నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ఏటూరునాగారం (ములుగు)జూలై 27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇటుక బట్టిలు, నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శనివారం ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో గల ఎ.ఆర్ ఇటుక బట్టిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా సహాయ కార్మిక అధికారి వి.వినోద తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టిలో పనిచేస్తున్న ఒడిసా, చత్తీస్ ఘడ్ కు చెందిన 8 మంది కార్మికలను వారి యొక్క సమస్యలు, వేతనము వివరములు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గల ఇటుక బట్టిలు,నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు పనిప్రదేశంల లో మెరుగైన సౌకర్యాలు, కార్మికుల యొక్క పిల్లల సంరక్షణకు వసతి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సహాయ కార్మిక అధికారిని ఆదేశించారు. నిర్మాణ రంగం సంబంధించిన కార్మిక సంఘాల నాయకులతో వచ్చే వారం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# చింతలమోరి గుడిసెల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డిప్యూటీ డిఎం,హెచ్ఓ క్రాంతి కుమార్





**- పూర్తి స్థాయి పర్యవేక్షణలో గొత్తి కోయలకు వైద్యం.**


ఏటూరునాగారం జూలై27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కన్నాయిగూడెం పీహెచ్సీ పరిధిలోని చిన్నబోయినపల్లి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న చింతలమోరి గోత్తికోయ హ్యాబిటేషన్ లో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతికుమార్పర్యవేక్షణలో ,డాక్టర్ అభినవ్,అమినిషా, నరసింగరావు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఓం ప్రకాష్ఆధ్వర్యంలో ఇంటింటా జ్వర సర్వే నిర్వహించడం జరిగినది.ఇందులో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారి రక్త పూతలను సేకరించి ల్యాబ్ కేంద్రానికి పంపించి పరీక్షలు చేపించారు. అనంతరం జ్వరాల భారిన పడిన వారిని గుర్తించి అవసరమున్న మందులు అందజేశారు. ప్రజలను సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగినది. ఎల్లప్పుడూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమేస్వీకరించాలని, వానాకాలం కనుక ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తాయని నీళ్ళని కాళీ పాత్రల్లో నిలవ ఉంచడం వలన దోమల పెరుగుదల పెరుగుతుందని నిలువ ఉంచకుండా ఉండాలని సూచించారు. ఆ ప్రాంతంలో డ్రై డే ను నిర్వహించి ఆంటీ లార్వా మెజర్స్ ను డాక్టర్ క్రాంతి కుమార్ పర్యవేక్షించాడు. మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేపించుకోవాలని అర్థం అయ్యేలా చెప్పారు.మొత్తం 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా10 మందికి జ్వరం,మరో పది మందికి ఆర్థి వాళ్లకు మిగితా జలుబు, దగ్గు, బలహీనంగా ఉన్న భాదితులు ఉండగా మెరుగైన వైద్యం కోసం డిప్యూటీ సిఎం హెచ్ఓ అదేశాలమేరకు డాక్టర్ అభినవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్,పల్లె దవాఖాన వైద్యురాలు అనిమిషా,సబ్ యూనిట్ వైద్యులు నరసింగరావు ,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఓం ప్రకాష్, ఏ ఎన్ ఎమ్ పుణ్యవతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఇలా మెడికల్ క్యాంప్ పెట్టించి మందులు, సూదులు వేసి గోలీలు ఇప్పించిన ఐటిడిఏ డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్ గొత్తి కోయ గుంపు ప్రజలు కృతజ్ఞతలు తెలిపి ఆందనం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై తాహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా




గార్ల, జులై 20 27, నిజం న్యూస్:- అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంటున్న జర్నలిస్టుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గార్ల మండల టియుడబ్ల్యూజే ఐజేయు కన్వినింగ్ కమిటీ తరఫున మండల తహహసిల్ ఆఫీస్ ముందు విలేకరులు ధర్నా నిర్వహించి గార్ల తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఏజెన్సీ ఏరియాలో ఉన్న జర్నలిస్టుల అందరికీ ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్ కార్డు విలేకరులందరికీ ఇవ్వాలని, విద్యా వైద్య సౌకర్యం అందరికీ సౌకర్యం కల్పించాలని, రైల్వే రాయితీలు కల్పించాలని, తదితర డిమాండ్లతో హక్కులతో గార్లలో బైక్ ర్యాలీ నిర్వహించి, తహశీల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల టి యు డబ్ల్యూ జే ఐ జేయు నాయకులు, ప్రశాంత్ రాము శంకర్ నేళం శ్రీను వజ్రం నాగేశ్వరరావు దువ్వ సతీష్ కొండల్ శ్రీకాంత్ తదితరులు నాయకత్వం వహించారు.

# ఐక్యరాజ్యసమితి తరుపున ఆఫ్రికా వెళ్లిన బంజారా నాయకులు జోగ్రాం నాయక్



గార్ల, జులై 27, నిజం న్యూస్:- గార్ల మండలం చిన్న బంజార గ్రామానికి చెందిన గిరిజన బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కొరకు చిన్నప్పటినుండి పాటుపడే జోగురాం నాయక్, బంజారా సేవా సమితి నిర్వహిస్తు, అనేక సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న ఐక్య రాజ్య సమితి వారు గుర్తించి 2020-21 సంవత్సరం నుండి " స్పెషల్ కన్సల్టేటివ్ స్టేటస్ " గుర్తింపు ఇచ్చారు.దీనిలో భాగంగా ఐక్య రాజ్య సమితి సమావేశాలకు బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ జోగ్రం తేజావత్ మరియు తేజావత్ కౌసల్య యుఎన్ఓ ఆఫ్రికా సిటీకి గత వారం రోజులగా వెళ్లడం ఐక్యరాజ్య సమితి ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. అప్రూవల్ ఫర్ ది ఎకనామిక్ %డ% సోషల్ అఫైర్స్ రెగ్యులర్ సెషన్, కమిటీ ఆన్ యునైటెడ్ నేషన్స్ హెడ్డుక్కుఆర్టర్, న్యూ యార్క్ సిటీ , సమావేశాలకు సంబంధించి ఇన్విటేషన్ ఐక్య రాజ్య సమితి, తరపున పలు బిరుదులు ఇవ్వడం అనేక దేశాలలో పాల్గొనడం జరిగిందని బంజారా సేవా సమితి తరపున తెలిపారు. ఈ విధంగా ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, గుర్తింపు పొందిన జోగురాం తేజ వత్, నాయక్ కు రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పుర ప్రముఖులు మేధావులు అభినందనలు తెలుపుతున్నట్లు బంజారా సేవాసమితి వర్గాలు తెలిపారు.

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ







భద్రాచలం జూలై 27 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందురోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ మండేటరీ ప్రోగ్రాం సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు దార బాలాజీ రావు అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మన్ డా ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో లో 100 మంది గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లో సెక్రటరీ విద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్,ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ పి. వంశీకృష్ణ, యశోద రాంబాబు,రఫీ, మధు,జకరయ్య,నాగేశ్వరరావు మునికేసవ్,సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అజీమ్,విక్టోరియా,రాజశేఖర్,చలపతి,పాషా,ప్రసన్నకుమార్, సీతరామ రెడ్డి,సాంబశివరావు,శేషుకుమార్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు,బాలు మహేంద్ర, మల్లికార్జునరావు,డా సంతోష్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్.



భద్రాచలం జూలై 27 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మొట్టమొదటి సారిగా భద్రాచలం విచ్చేసి శ్రీసీతారామచంద్ర స్వామి వారి దర్శనం ఆలయ మర్యాదలతో చేసుకున్న "తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మరియు వారి బృందంఈ కార్యక్రమంలో జిల్లా ఐ ఎన్ టి యు సి నాయకులు, ఐ టి సి ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు, భద్రాచలం మండల నాయకులు మహమ్మద్ జిందా, గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, చితీరల హేమంత్ , ట్రాక్టర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జెసిబి సతీష్, మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి



భద్రాచలం జులై 27 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదావరికి వరద పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న గోదావరి వరద బాధితుల పునరావస.కేంద్రాలను బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు, పోషకాహారం అందించాలని వరదల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు సునిల్ కుమార్ అన్నారుభద్రాచలం పట్టణంలో వరద ప్రభావిత కాలనీలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వరద సహాయ చర్యలో పాల్గొని బాధితులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వరద బాధితులకు 10000 రూపాయలు నష్టపరిహారం పెంచి నేడు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐనాల రామకృష్ణ,దానియేలు ప్రదీప్,లక్ష్మణ్,బడిశా నాగరాజు, చిట్టిమల్ల అనిల్,జల్లి రామకృష్ణ,తెల్లం రాణి,యాదామని తదితరులు ఉన్నారు

## జోరు వానలకు ఉప్పొంగిన.. తాలి పేరు. గోదావరి

### - రోడ్లపైకి వరద నీరు నిలిచిపోయిన రాకపోకలు



చర్ల జూలై 27 (నిజం న్యూస్) గత వారం రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వానలకు చతీష్ గడ్ లోని చింత వాగు. చీకటి వాగు రాళ్లవాగు లనుండి భారీ వరద నీరు తాలిపేరు ప్రాజెక్టుకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు 25 గేట్లు ఎత్తివేసి 10.9.676. క్యూసెక్కుల దిగువ ప్రాంతానికి విడుదల చేశారు ఎగువన కురుస్తున్న వానలకు గోదావరి తాలి పేరు భద్రాచలం వద్ద నీటిమట్టం 54.అడుగులకు చేరుకుంది మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు భద్రాచలం నుండి చర్ల ప్రధాన రహదారి తూరుబాక గంగోలు బుర్రవేముల కుదునూరు.ప్రధాన రహదారిపై వరద నీరు చేరుకోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తేగడ వంతెన పక్కన ఉన్న ఇంటి చుట్టు నీరు చేరుకుంది. దండుపేట ఇండ్ల దరిదాపులో వరద నీరు చేరుకుంది. కొండాపురం వద్ద రోడ్డు పైకి వరద నీరు చేరుకోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితులు తప్ప ఎవరు ఇంటి నుండి బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు



# గోదావరి ఉగ్రరూపం 53 అడుగులు దాటడంతో మూడవ ప్రమాద హెచ్చరిక జారీ

**- తీవ్ర రూపం దాల్చుతున్న వరద ఉధృతి ఇతర రాష్ట్రాలకు రాకపోకలు బంద్**
**- పునరావాస కేంద్రాలుకు తరలి వెళ్లాలి కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్**


భద్రాచలం జులై 27 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తున్న గోదావరి లోతట్టు ప్రాంతాలను ముంపుకు గురిచేస్తుంది.ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరుకోవడంతో భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. కాగా గత రెండు వారాలుగా పెరుగుతూ తగ్గుతూ వస్తున్న గోదావరి ఇప్పటికే రెండుసార్లు రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని మించి ప్రవహించింది. మొదటిసారి అధిక నీటిమట్టం 50.6 అడుగుల మేరకు చేరుకోగా అక్కడి నుంచి నిదానంగా నీటిమట్టం తగ్గుతూ గోదావరి కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే గోదావరి శాంతిస్తుందని ఊపిరి పీల్చుకునే లోపే ఎగువ ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో గోదావరిలో కలుస్తున్న వరద నీటి ప్రభావంతో గోదావరి నీటిమట్టం మళ్లీ అంతకంతకు పెరుగుతూ ప్రస్తుతం 53 అడుగులు దాటి ప్రవహిస్తుంది.రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయిన నాటి నుండే అక్కడక్కడ లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరుకునే అవకాశాలు ఉండడంతో అధికారులు వరద ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉన్నారు.ఈ మేరకు నీటమునిగిన లంక గ్రామాలలోని ప్రజలను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు తరలిస్తూ ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు..తీవ్ర రూపం దాల్చుతున్న వరద ఉధృతిఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుకుతుంది. ఈ మేరకు గోదావరి వరదలను ప్రభావితం చేసే ప్రాజెక్టులు నీటిమట్టం గరిష్ట సాయి చేరుకోవడంతో సంబంధిత అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి వరద ఉధృతి గంటకు పెరుగుతూ తీవ్ర రూపం దాల్చుతుంది. లోతట్టు ప్రాంతాలలోకి వరద నీరు భారీగా చేరుకోవడంతోపాటు మరింత వ్యాప్తి చెందుతూనే ఉంది. దీంతో గోదావరిలో కలిసే వాగులు, వంకలు బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల వాటి పరిసర ప్రాంతాల్లో సైతం వరద వ్యాప్తి వేగంగా జరుగుతుంది. ఈ మేరకు బ్యాక్ వాటర్ ను నదిలోకి పంపేందుకు అధికార యంత్రం అధిక సామర్థ గలమోటార్లను వినియోగిస్తూ బ్యాక్ వాటర్ ను గోదావరి లోకి పంప్ చేస్తున్నారు.ఇతర రాష్ట్రాలకు రాకపోకలు బంద్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరి నది నదిలో వరద ఉధృతి పెరగడంతో గోదావరికి అనుసంధానమై ఉన్న వాగులు వంకల్లో బ్యాక్ వాటర్ ఉప్పొంగి వరద నీరు రోడ్లపై చేరుతుంది. ఈ మేరకు రవాణా వ్యవస్థ స్తంభించిపోతుంది. ఈ నేపద్యంలో ఇతర రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై కి వరదనీయ చేరుకోవడంతో చతిస్గడ్, ఆంధ్ర రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అవుతున్నాయి. ఇప్పటికే భద్రాచలం నుండి కూనవరం వెళ్లే మార్గం పైకి వరద నీరు చేరుకోవడంతో ఆ మార్గం గుండ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నందిగామ, మురుమూరు ప్రధాన రహదారిపై గోదారి ప్రవహిస్తుండడంతో అక్కడ సైతం రాకపోకలు సాగించే అవకాశం లేకపోయింది. కాదా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక నుండి రెడ్డిపాలెం వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపై కి వరద నీరు చేరుకున్నాయి. అదేవిధంగా బూర్గంపాడు నుండి సోంపల్లి గ్రామానికి సైతం వెళ్లే అవకాశం లేకుండా రోడ్లపైకి గోదావరి వరద నీరు వచ్చి చేరింది. ఇదేవిధంగా దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం, బూర్గంపాడు మండలంలోని పలు లంక గ్రామాలకు వరద ముప్పు గంట గంటకు పెరుగుతూనే ఉంది.పునరావాస కేంద్రాలుకు తరలి వెళ్లాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్.భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ శనివారం సాయంత్రం సుమారు 4 గంటల సమయానికి 53 అడుగుల వరకు నీటిమట్టం చేరుకోవడంతో మూడవ ప్రమాద హెచ్చరిక అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సైతం అధికారుల సూచనల మేరకు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు గోదావరి వరదలు ప్రభావిత ప్రాంతాలలోని సమస్యలపై అప్రమత్తంగా ఉన్నారని ప్రజలను ఆందోళనకు గురి చేసే వదంతులను, అసత్యాలను ఎవరు ప్రచారాలు చేయొద్దని ఆయన హెచ్చరించారు.

## త్రివేణి పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు



భద్రాచలం జులై 25 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం:త్రివేణి పాఠశాల భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర విశిష్టత ఉట్టిపడేలా సాంప్రదాయ బోనాల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ భద్రాచల పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఆషాడమాస బోనాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బోనాల పండుగ విశిష్టతను తెలియజేయడానికి కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు అమ్మవారు పోతురాజు వేషధారణలో అలంకరించి మరియు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి వివిధ రకాల పండ్లు కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి బోనాల సంబరాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పండ్లు కూరగాయల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ కాలం మారుతున్న సందర్భంలో వచ్చే వివిధ రకాల అనారోగ్యాల నుండి వారిని వారు రక్షించుకోవడానికి ఎటువంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలో,ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏవో





బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల దేవి, అకాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ సురేష్**
**- అక్రమ రవాణా చేసే వారి పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఐ సురేష్ పిలుపునిచ్చారు**



టేకులపల్లి జూలై 27 (నిజం చెబుతాం న్యూస్):అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ( ఏ ఐ డి) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ క్రమ రవాణా అనేది నానాటికి వివిధ రూపాల్లో మారుమూల గ్రామస్థాయిలో కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ముఖ్యంగా మహిళలు బాలికలను ప్రధాన లక్ష్యంగా చేసుకొని వివిధ రూపాల్లో అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు .సామాజిక మాధ్యమాలలో అనగా ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ ట్విట్టర్ చాట్ రూమ్స్ తదితరాలలో మన వ్యక్తిగత వివరాలను పొందుపరచవద్దని అలా చేసినట్లయితే అక్రమ రవాణా దారులకు మనము ఒక అవకాశం ఇచ్చినట్లేనని తెలిపారు. హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు సత్ప్రవర్తనతో మెలిగి మంచి నడవడిక తోటి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లి జీవితంలో స్థిరపడాలని బోధించారు సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తకాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వేలు కుదిరినప్పుడల్లా ఆరుబయట మైదానంలో ఆడుకుంటూ మానసిక ప్రశాంతతను పొందాలని తెలిపారు సెల్ఫోన్ విరివిరిగా ఉపయోగించడం వల్ల అనేక రకమైన మానసిక శారీరక రుగ్మతలకు లోనవాల్సి వస్తుందని చిన్న వయసులోనే అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటే జీవితం అంధకారం అవుతుందని తెలిపారు .యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ సోషల్ మొబలైజర్ కుటుంబరావు మాట్లాడుతూ అక్రమ రవాణా విస్తరిస్తుందని అక్రమ రవాణా దారులు ఏ రూపంలోనైనా మనమీద దాడి చేయవచ్చు అని తెలిపారు అక్రమ రవాణా చేయడం ద్వారా ఆడపిల్లలను మహిళలను వ్యభిచార వృత్తి లోకి బలవంతంగా నెట్టబడుతున్నారని బాల్య వివాహాలు కూడా అక్రమ రవాణాకు ఒక కారణమని తెలిపారు బాల్య వివాహ నిరూమోలను చట్టాన్ని సమగ్రంగా అమలుపరచినప్పుడే ఆడపిల్లలు చదువుకొని అన్ని రంగాల్లో రాణిస్తారని వారిని ప్రోత్సహించాలని తెలిపారు అదేవిధంగా మానవ అక్రమ రవాణా లో మన శరీరాన్ని అవయవాలను కూడా వేరుచేసి అమ్ముతూ సామాన్య లేక జీవితాలతోటి ఆడుకుంటారని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలి లేదా డైల్ 100 నెంబర్ కు లేదా 1098 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఐడీ సంస్థ బాధ్యులు కుటుంబరావు, మాన్ సింగ్ విద్యార్థిని విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి




పెనుబల్లి : జూలై 27 (నిజం చెపుతాం ) ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలని ఎంపిడిఓ అన్నపూర్ణ అన్నారు. శనివారం మండల పరిధి లోని అడవి మల్లెల గ్రామంలో ఎంపీడీవో అన్నపూర్ణ ఆధ్వర్యలో వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ఆరోగ్య సిబ్బంది పంచాయితి సిబ్బంది తో కలిసి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కలిగించినారు అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయించినారు. మండల పరిధిలో గ్రామాలలో వైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి హెల్త్ క్యాంపులు, ఇంటింటి సర్వే, నీటి నిల్వలు తొలగించడం చేయడం జరుగుతుందని, గుర్తించిన జ్వరం కేసులకు అవసరమైన రక్త పరీక్షలు చేయించి ముఖ్యంగా ప్లేట్లెట్ కౌంట్ ఇక్కడే ఆరోగ్య కేంద్రంలోని అందుబాటులో ఉన్నదని ,ఎవరు రక్తపరీక్షల కొరకు ప్రైవేటు ల్యాబ్ లకు వెళ్ళవద్దని అవసరమైన అన్ని రకాల రక్త పరీక్షలకు మనకు అందుబాటులో ఉన్నాయని, వర్షాలు కురుస్తుండడం వలన సీజనల్ గా సంక్రమించే వ్యాధులు దోమల ద్వారా ఈగల ద్వారా ప్రభలే అవకాశం ఉన్నది కావున,చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చును ముఖ్యంగా వర్షాకాలంలో దోమలు ఈగల ఉధృతి వలన ప్రాణాంతకమైన వ్యాధులు డెంగ్యూ మలేరియా ఆహార కలుషితం నీటి కలుషితం వలన టైఫాయిడ్, తీవ్రమైన విరోచనాలు వచ్చే అవకాశం ఉన్నదిముందస్తు జాగ్రత్తలు ద్వారా ప్రాణాంతక వ్యాధి డెంగ్యూ ను నివారించుకోనేందుకు వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్ హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు నిర్మల కుమారి పంచాయతీ సెక్రెటరీ మహేష్,ఏ న్ మ్ కుమారి, ఆశా కార్యకర్తలు యశోద, కుమారి, నిర్మల, రమాదేవి, నాగలక్ష్మి పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు

## పురుగులమందు సేవించ...వ్యక్తి ఆత్మహత్య



చర్ల జూలై 27 (నిజం న్యూస్ ) కలివేరు గ్రామానికి చెందిన పోడియం నరేష్( 34) శుక్రవారం పురుగుల మందు సేవించి మృతి చెందాడు. కొద్ది రోజుల క్రితం భార్యాభర్తల మధ్య కలహాల నేపథ్యంలో భార్య పుట్టింటికి వెళ్ళింది ఆమె రాకపోవడంతో మనస్థాపన చెంది ఇంట్లో పురుగుల మందు సేవించి మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేశారు


## గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపాలి

**- కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజ్ లు లీకు కాకుండా ఆంధ్ర అధికారులతో చర్చించాలి**
**- పునరావాస కేంద్రాలలోని వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**- ముంపు గుర్రైన కుటుంబాలకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలి**
**- సహాయక చర్యల్లో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు**



భద్రాచలం జులై 27 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీకు కావడంతో మరియు వర్షపు నీరు బ్యాక్ వాటర్ తో భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ అశోక్ నగర్ కొత్త కాలనీలు ముంపుకు గురి కావడం జరిగింది. ముంపు గుర్రైన ఏఎంసీ కాలనీలో ప్రజలను అధికారులతో మాట్లాడి పునరావాస కేంద్రాలకు వరద ముంపు బాధితులకు అండగా సిపిఎం నాయకులు కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. గత రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో వచ్చిన వర్షపు వరద నీటితోపాటు కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీక్ అవడంతో గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించి కాలనీలు ముంపుకు గురి కావడం జరిగిందని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులతో చర్చించి కరకట్ట ఆంధ్ర ప్రాంతం భూభాగంలోని స్లూయిజులు లీకు కాకుండా వెంటనే చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్టును ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేయాలని వారు కోరారు. పునరావాస కేంద్రాలకు తరలించిన గోదావరి వరద బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముంపుకు గుర్రైన కుటుంబాలకు కుటుంబానికి పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ స్థానిక నాయకులు యు జ్యోతి, సత్యవతి, నరసింహారావు, సీత , గోవర్ధన ఝాన్సీ, సరోజినీ, పూర్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## జులై 29 న దివ్యాంగుల ఉచిత బస్ పాసుల శిబిరం



టేకులపల్లి జూలై 27( నిజం చెబుతాం న్యూస్) టేకులపల్లి బోడు సెంటర్లో వికలాంగులకు ఉచిత బస్సు పాసులను జులై 29 న ఉదయము 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ శిబిరాన్ని కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని,శిబిరం నిర్వకులు ఇసనపల్లి శామ్యూల్, బి నరేందర్ కుమార్ లు తెలియజేసారు . అర్హులైన దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్, ఆధార్ ధ్రువీకరణ పత్రం జిరాక్స్,ఒక ఫోటో, ఆన్లైన్ చార్జీ కొరకు 50 రూపాయలు వారి వెంట తీసుకు రాగలరు. ఈ వికలాంగుల బస్సు పాస్ ద్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆర్డినరీ బస్సులలో ఎక్స్ప్రెస్ బస్సులలో డీలక్స్ బస్సులలో 50 శాతం చార్జీతో రాష్ట్రమంతా తిరగవచ్చుఅని వారు తెలియజేసినారు. ఈ అవకాశాన్ని టేకులపల్లి మండలంలో ఉన్న విక లాంగులు అందరూ ఉపయోగించుకోగలరని కొత్తగూడెం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధే రాష్ట్ర బడ్జెట్



**- రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి.**

మహేశ్వరం, జులై 27 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ లో అన్ని వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ పేదల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఉందని ఆయన హర్షం వ్యక్తపరిచారు. శిశు, విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మూసి సుందరీకరణ, హైదరాబాద్ అభివృద్ధికి, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను ప్రోత్సహించేలా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజల యొక్క బాధలను చెప్పుకునే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. నిరుద్యోగులు, చిన్న వ్యాపారస్తులు, పేదవారికి ఆర్థికంగా ఎదగడానికి ఈ బడ్జెట్ ఎంతో మేలు జరుగుతోందని ఆయన చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలకు ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్టేషనరీ కోసం వెళ్లి మహిళ అదృశ్యం



మహేశ్వరం, జులై 27 నిజం, న్యూస్ ప్రతినిధి: స్టేషనరీ కోసం ఇంటి నుండి బయటకు బయలు దేరిన మహిళ అదృశ్యమైన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పహడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముక్తార్ బేగం, మహమ్మద్ కలీంకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కూతురు ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది. తన సోదరుడికి పరీక్ష ప్యాడ్ ను కొనడానికి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇరుగుపరుగున ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పహడీ షరీఫ్ పోలీసులు తెలిపారు.

## మంజీర పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



పటాన్ చెరు జులై 27(నిజం చెపుతాం) తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను మంజీరా స్కూల్ ఇస్నాపూర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్కూల్ డైరెక్టర్ జగన్ మోహన్ పాల్గొని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసారు. ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. భోనం అనగా భోజనం అని అర్థంమని, ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళతారనీ, అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే, సారెలను అమ్మ వారికి అందించి పూజిస్తారన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.రేవతి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్ సభ్యులు



శేరిలింగంపల్లి, 27 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో శిల్పవ్యాలి మాధవహిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులైన ఎం.ఎ. రావ్,వంశీ, లవకుమార్,భాస్కర్, మాధవహిల్స్ నుండి కృష్ణ, వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గౌరవప్రదంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగ కాలనీలోని డ్రైనేజీ పనులు,రోడ్డు పనులపై చర్చించారు. అనంతరం, సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆరెకపూడి గాంధీ తనవంతు సహకారం అందిస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థి



చేవెళ్ల, జులై 27 (నిజం న్యూస్) : జపాన్ లో జరగబోయే సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థి సర్బజిత్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన సైన్స్ ఇన్స్పైర్ పరీక్షను చేవెళ్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థి సర్బజిత్ పాల్గొనగా, జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇన్స్పైర్ పరీక్ష నుంచి ఇదొక అద్భుత అవకాశం కలదన్నారు. ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్, ఎన్ఐఎఫ్ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు ప్రతి రాష్ట్రం నుంచి నలుగురు విద్యార్థులు చొప్పున జపాన్ లో జరగబోయే సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు అవకాశం కలదన్నారు. మా మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్






పటాన్ చెరు జులై 27 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటేల్ గూడా గ్రామ పరిధిలో ఉన్న ఇష్ట కళాశాల ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కు బానిసై విలువైన తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేస్తున్నారని బల్మూరి వెంకట్ అన్నారు,ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి విద్యార్థి ముందుకు వచ్చి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు, డ్రగ్స్ నిర్మూలనకు ఇష్ట కళాశాల యజమాన్యం విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని బల్మూరి వెంకట్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కార్తీక్ కోట, అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్ ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పటాన్చెరులో ర్యాలీగా డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కల్పించారు.

## వైష్ణవి పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు





పటాన్ చెరు జూలై 27(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామం వైష్ణవి పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మాట్లాడుతూ... విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.మాధవి, అధ్యాపకులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాశంమైలారం లో పేలిన బాయిలర్ మిషన్





**- నలుగురికి తీవ్ర గాయాలు**

**- కొందరికి పరిస్థితి విషమం**

పటాన్ చెరు జులై 27 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాశంమైలారం పారిశ్రామిక వాడలోని విరూపాక్ష ఆర్గానిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో శనివారం ఒక్కసారిగా బాయిలర్ ఫేలీ నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని శకటాలతో మంటలను అదుపు చేశారు.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పాశమైలారంలోని పారిశ్రామిక వాడ లో ఉన్నా వీరుపాక్ష ఆర్గానిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో బాయిలర్ ల వద్ద మరమ్మత్తు చేస్తున్న సమయంలో కోల్ యాష్ మారుస్తుండగా ఒక్కసారిగా బాయిలర్ పేలడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న అనంతరెడ్డి,శ్రీకాంత్,హరిప్రసాద్,దీపక్ అనే కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.ఇందులో అనంత్ రెడ్డి,శ్రీకాంత్ ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.వీరినీ పటాన్చెరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న భానూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపిస్తున్నట్లు తెలిసిందిజరిగిన ప్రమాదం చిన్నది.అత్యున్నత సేఫ్టీ మా పరిశ్రమ లక్ష్యం.పరిశ్రమ జనరల్ మేనేజర్ రాజేష్.ఈ ప్రమాదంపై పరిశ్రమ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ మా పరిశ్రమలో అత్యున్నత సేఫ్టీ పరికరాలు ఉన్నాయని ఆయన తెలిపారు.తమ పరిశ్రమ సేఫ్టీ కి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు.బాయిలర్ దగ్గర మరమ్మతులు జరుగుతున్న సమయంలో చిన్న ప్రమాదం జరిగింది అని అన్నారు.ఇందులో నలుగురు కార్మికులకు గాయాలైన మాట వాస్తవమే కాని అవి సాధారణ గాయాలు అని ఆయన తెలిపారు. గాయాల పాలైన కార్మికులకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచామని అన్నారు.వారి ప్రాణాలకు ఎలాంటి హాని లేదని ఆయన తెలిపారు.

## టిసి కావాలా.! ఐతే వేయ్యి కట్టాలీ.!




**- వసూళ్లకు పాల్పడుతున్న శిశు విహార్ స్కూల్ యాజమాన్యం.!**

**- విద్యా హక్కు చట్టం నిబంధనలు బుట్ట దాఖలు.!**

**- చోద్యం చూస్తున్న అధికారులు.!**

పటాన్ చెరు జులై 27 (నిజం చెపుతాం)విద్యను అందించాల్సిన విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా తమ సంస్థలను నడుపుతూ మధ్యతరగతి తల్లిదండ్రుల నడ్డి విరగొడుతున్నారు.విద్యాహక్కు చట్టం నిబంధనల ప్రకారం పాఠశాలలు నిర్వహించాల్సిన యాజమాన్యాలు వసూళ్ల పర్వానికి తెగబడుతుండడంతో ఇక్కడ నిబంధనలు బుట్ట దాఖలే.పటాన్చెరులో నివాసం ఉండే ఓ మధ్యతరగతి కుటుంబీకుడు బీరప్ప తన ఇద్దరు కుమారులను పటాన్చెరు లోని శిశువిహార్ స్కూల్లో గత సంవత్సరం చేర్పించాడు. కొన్ని కారణాలవల్ల మరో స్కూల్లో చేర్పించాలని నిర్ణయించుకొని శిశు విహార్ స్కూల్ యాజమాన్యాన్ని తమ ఇద్దరి పిల్లల టి.సి ఇవ్వాలని అడిగితే వేయి కడితేనే ఇస్తామని చెప్పారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయమై స్కూల్ డైరెక్టర్ బీనా పెళ్లైనీ వివరణ అడగగా టి.సి కావాలంటే ప్రతి విద్యార్థికి పేరుమీద ప్రభుత్వానికి డి.డి కట్టాల్సి ఉంటుందని సమాధానం చెప్పారు,ఇదే విషయమై ఎం.ఈ.ఓ రాథోడ్ ను వివరణ కోరగా అలాంటి నిబంధన ఏమీ లేదని చెప్పారు,అయినా కూడా డబ్బులు కడితే కానీ టి.సి ఇవ్వలేదు.గతంలో అనుమతులు లేకుండా పుస్తకాలు అమ్ముతున్నారన్న ఫిర్యాదుతో సదరు స్కూల్ యాజమాన్యానికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.అయినా కూడా శిశు విహార్ స్కూల్ యాజమాన్యం తీరు మారలేదు అన్న ఆరోపణలు ఉన్నాయి.గతంలో ఓ కేసులో ఫీజు బకాయిల పేరిట గాని మారే ఇతర కారణాలవల్ల విద్యా సంస్థ టి.సి ఇవ్వడానికి నిరాకరించవద్దని టి.సి పొందడం విద్యార్థుల హక్కు అని హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ విషయాన్ని విద్యాశాఖ ప్రతి పాఠశాలలకు సమాచారం ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందుల పాలు చేయవద్దు అన్నా నిబంధన పెట్టాల్సిన అవసరం ఎంతో ఉంది.

## అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్



**- అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి**

పటాన్ చెరు జులై 27(నిజం చెపుతాం) మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ అఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఎం.డి.ఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. రక్షణ రంగంలో భారత్ ప్రపంచ దేశాలకు దీటుగా నిలబడేందుకు కలాం చేసిన కృషి ఎంతో గొప్పదని ప్రిథ్వీరాజ్ కొనియాడారు. యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఎదిగేలా ఆయన ప్రసంగాలు దోహదం చేశాయన్నారు. అతి చిన్న స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయికి చేరుకునేలా సాగించిన ఆయన జీవిత ప్రయాణం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,అశోక్, చందు,శ్రీధర్,కిష్టయ్య,కృష్ణ,జయశ్రీ మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్..**

మాడ్గుల జులై 27(నిజం చెపుతాం) వెల్దండ మండలంలోని శ్రీశైలం రహదారిపై కొత్త చౌరస్తా సమీపంలో నేడు దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంతో పాటు కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మాడ్గుల మండల కేంద్రంలో మాట్లాడుతు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులతో పాటు రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## మాడ్గుల మండల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూతనివ్వాలి



**- బిఆర్ ఎస్ జిల్లా నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి**

మాడ్గుల జులై 27 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి సొంత ఊరు అయినప్పటికీ అభివృద్ధి చెందాల్సినంత వేగంగా చెందలేదని ఈ ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్తగారు ఊరైన మాడ్గుల మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తరచు వివిధ సందర్భాలలో మాట్లాడినప్పుడు మాడ్గుల మండలానికి చెందిన ఉద్దండ నాయకులు ఉన్నప్పటికీ దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి వద్దకు వెళ్లేవారు సొంత పనుల నిమిత్తం పోయారే తప్ప అభివృద్ధి కోసం అంతగా పట్టు పట్టనందునే హైదరాబాద్ కు సమీపంలో ఉన్న మాడ్గుల మండలం అభివృద్ధి చెందలేదని అంటుండేవారని రెడ్డి కృష్ణారెడ్డి శనివారం అన్నారు.మాడ్గుల మండలం సమీపం నుంచే (ఆర్ఆర్ఆర్) రోడ్డు వెళ్తున్నట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర ప్రగ్గాలే చేతిలో ఉన్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాడ్గుల మండల అభివృద్ధికి గాను పారిశ్రామికంగా,విద్యా పరంగా, వైద్య పరంగా నిధులను ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూయించి,రైతన్నలకు సాగునీరు అందించేందుకు పెండింగ్ లో ఉన్న డిండి, కల్వకుర్తి ఎత్తిపోతలకు నిధులు ఇవ్వాలని ఆయన కోరారు.

## పబ్లిక్ స్కూల్ లో బోనాల పండుగ సంబరాలు



**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రత్యూష-ప్రవీణ్ రెడ్డి దంపతులు**

జిన్నారం జులై 27(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తికి చెందిన బొల్లారం పబ్లిక్ స్కూల్లో శనివారం బోనాల పండుగ ఉత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. బోనాలతో ప్రకృతిని పూజించడం మన సంప్రదాయమన్నారు. సందర్భానుగుణంగా అద్భుత కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్న ప్రిన్సిపల్ ప్రభు గారిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి దంపతులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన బోనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధే రాష్ట్ర బడ్జెట్

**- రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి.**



మహేశ్వరం, జులై 27 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ లో అన్ని వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ పేదల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఉందని ఆయన హర్షం వ్యక్తపరిచారు. శిశు, విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మూసి సుందరీకరణ, హైదరాబాద్ అభివృద్ధికి, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను ప్రోత్సహించేలా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజల యొక్క బాధలను చెప్పుకునే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. నిరుద్యోగులు, చిన్న వ్యాపారస్తులు, పేదవారికి ఆర్థికంగా ఎదగడానికి ఈ బడ్జెట్ ఎంతో మేలు జరుగుతోందని ఆయన చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలకు ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్టేషనరీ కోసం వెళ్లి మహిళ అదృశ్యం



మహేశ్వరం, జులై 27 నిజం, న్యూస్ ప్రతినిధి: స్టేషనరీ కోసం ఇంటి నుండి బయటకు బయలు దేరిన మహిళ అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముక్తార్ బేగం, మహమ్మద్ కలీంకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కూతురు ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది. తన సోదరుడికి పరీక్ష ప్యాడ్ ను కొనడానికి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇరుగుపరుగున ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపారు.

## మంజీర పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



పటాన్ చెరు జులై 27(నిజం చెపుతాం) తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను మంజీరా స్కూల్ ఇస్నాపూర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్కూల్ డైరెక్టర్ జగన్ మోహన్ పాల్గోని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసారు. ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. భోనం అనగా భోజనం అని అర్థమని, ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళతారనీ, అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఒడి బియ్యం, చీరే, సారెలను అమ్మ వారికి అందించి పూజిస్తారన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.రేవతి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్ సభ్యులు



శేరిలింగంపల్లి, 27 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో శిల్పవ్యాలి మాధవహిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులైన ఎం. ఎ. రాఘవమూర్తి, లవకుమార్,భాస్కర్, మాధవహిల్స్ నుండి కృష్ణ, వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గౌరవప్రదంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగ కాలనీలోని డ్రైనేజీ పనులు,రోడ్డు పనులపై చర్చించారు. అనంతరం, సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆరెకపూడి గాంధి తనవంతు సహకారం అందిస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థి



చేవెళ్ల, జూలై 27 (నిజం న్యూస్) : జపాన్ లో జరగబోయే సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థి సర్బజిత్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన సైన్స్ ఇన్స్పైర్ పరీక్షను చేవెళ్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థి సర్బజిత్ పాల్గొనగా, జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇన్స్పైర్ పరీక్ష నుంచి ఇదొక అద్భుత అవకాశం కలదన్నారు. ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్, ఎన్ఐఎఫ్ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు ప్రతి రాష్ట్రం నుంచి నలుగురు విద్యార్థులు చొప్పున జపాన్ లో జరగబోయే సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు అవకాశం కలదన్నారు. మా మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్






పటాన్ చెరు జులై 27 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటేల్ గూడా గ్రామ పరిధిలో ఉన్న ఇష్ట కళాశాల ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కు బానిసై విలువైన తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేస్తున్నారని బల్మూరి వెంకట్ అన్నారు,ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి విద్యార్థి ముందుకు వచ్చి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు, డ్రగ్స్ నిర్మూలనకు ఇష్ట కళాశాల యజమాన్యం విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని బల్మూరి వెంకట్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కార్తీక్ కోట, అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్ ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పటాన్చెరులో ర్యాలీగా డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కల్పించారు.

## వైష్ణవి పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు





పటాన్ చెరు జూలై 27(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామం వైష్ణవి పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మాట్లాడుతూ... విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.మాధవి, అధ్యాపకులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాశంమైలారం లో పేలిన బాయిలర్ మిషన్





**- నలుగురికి తీవ్ర గాయాలు**

**- కొందరికి పరిస్థితి విషమం**

పటాన్ చెరు జులై 27 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాశంమైలారం పారిశ్రామిక వాడలోని విరూపాక్ష ఆర్గానిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో శనివారం ఒక్కసారిగా బాయిలర్ ఫేలీ నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని శకటాలతో మంటలను అదుపు చేశారు.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పాశమైలారంలోని పారిశ్రామిక వాడ లో ఉన్నా వీరుపాక్ష ఆర్గానిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో బాయిలర్ ల వద్ద మరమ్మత్తు చేస్తున్న సమయంలో కోల్ యాష్ మారుస్తుండగా ఒక్కసారిగా బాయిలర్ పేలడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న అనంతరెడ్డి,శ్రీకాంత్,హరిప్రసాద్,దీపక్ అనే కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.ఇందులో అనంత్ రెడ్డి,శ్రీకాంత్ ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.వీరినీ పటాన్చెరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న భానూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపిస్తున్నట్లు తెలిసిందిజరిగిన ప్రమాదం చిన్నది.అత్యున్నత సేఫ్టీ మా పరిశ్రమ లక్ష్యం.పరిశ్రమ జనరల్ మేనేజర్ రాజేష్.ఈ ప్రమాదంపై పరిశ్రమ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ మా పరిశ్రమలో అత్యున్నత సేఫ్టీ పరికరాలు ఉన్నాయని ఆయన తెలిపారు.తమ పరిశ్రమ సేఫ్టీ కి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు.బాయిలర్ దగ్గర మరమ్మతులు జరుగుతున్న సమయంలో చిన్న ప్రమాదం జరిగింది అని అన్నారు.ఇందులో నలుగురు కార్మికులకు గాయాలైన మాట వాస్తవమే కాని అవి సాధారణ గాయాలు అని ఆయన తెలిపారు. గాయాల పాలైన కార్మికులకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచామని అన్నారు.వారి ప్రాణాలకు ఎలాంటి హాని లేదని ఆయన తెలిపారు.

## టిసి కావాలా.! ఐతే వేయ్యి కట్టాలి.!




**- వసూళ్లకు పాల్పడుతున్న శిశు విహార్ స్కూల్ యాజమాన్యం.!**

**- విద్యా హక్కు చట్టం నిబంధనలు బుట్ట దాఖలు.!**

**- చోద్యం చూస్తున్న అధికారులు.!**

పటాన్ చెరు జులై 27 (నిజం చెపుతాం)విద్యను అందించాల్సిన విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా తమ సంస్థలను నడుపుతూ మధ్యతరగతి తల్లిదండ్రుల నడ్డి విరగొడుతున్నారు.విద్యాహక్కు చట్టం నిబంధనల ప్రకారం పాఠశాలలు నిర్వహించాల్సిన యాజమాన్యాలు వసూళ్ల పర్వానికి తెగబడుతుండడంతో ఇక్కడ నిబంధనలు బుట్ట దాఖలే.పటాన్చెరులో నివాసం ఉండే ఓ మధ్యతరగతి కుటుంబీకుడు బీరప్ప తన ఇద్దరు కుమారులను పటాన్చెరు లోని శిశువిహార్ స్కూల్లో గత సంవత్సరం చేర్పించాడు. కొన్ని కారణాలవల్ల మరో స్కూల్లో చేర్పించాలని నిర్ణయించుకొని శిశు విహార్ స్కూల్ యాజమాన్యాన్ని తమ ఇద్దరి పిల్లల టి.సి ఇవ్వాలని అడిగితే వేయి కడితేనే ఇస్తామని చెప్పారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయమై స్కూల్ డైరెక్టర్ బీనా పెళ్లెనీ వివరణ అడగగా టి.సి కావాలంటే ప్రతి విద్యార్థికి పేరుమీద ప్రభుత్వానికి డి.డి కట్టాల్సి ఉంటుందని సమాధానం చెప్పారు,ఇదే విషయమై ఎం.ఈ.ఓ రాథోడ్ ను వివరణ కోరగా అలాంటి నిబంధన ఏమీ లేదని చెప్పారు,అయినా కూడా డబ్బులు కడితే కానీ టి.సి ఇవ్వలేదు.గతంలో అనుమతులు లేకుండా పుస్తకాలు అమ్ముతున్నారన్న ఫిర్యాదుతో సదరు స్కూల్ యాజమాన్యానికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.అయినా కూడా శిశు విహార్ స్కూల్ యాజమాన్యం తీరు మారలేదు అన్న ఆరోపణలు ఉన్నాయి.గతంలో ఓ కేసులో ఫీజు బకాయిల పేరిట గాని మారే ఇతర కారణాలవల్ల విద్యా సంస్థ టి.సి ఇవ్వడానికి నిరాకరించవద్దని టి.సి పొందడం విద్యార్థుల హక్కు అని హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ విషయాన్ని విద్యాశాఖ ప్రతి పాఠశాలలకు సమాచారం ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందుల పాలు చేయవద్దు అన్నా నిబంధన పెట్టాల్సిన అవసరం ఎంతో ఉంది.

## అబ్దుల్ కలాం విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్



**- అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి**

పటాన్ చెరు జులై 27(నిజం చెపుతాం) మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ అఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఎం.డి.ఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. రక్షణ రంగంలో భారత్ ప్రపంచ దేశాలకు దీటుగా నిలబడేందుకు కలాం చేసిన కృషి ఎంతో గొప్పదని ప్రిథ్వీరాజ్ కొనియాడారు. యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఎదిగేలా ఆయన ప్రసంగాలు దోహదం చేశాయన్నారు. అతి చిన్న స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయికి చేరుకునేలా సాగించిన ఆయన జీవిత ప్రయాణం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,అశోక్, చందు,శ్రీధర్,కిష్టయ్య,కృష్ణ,జయశ్రీ మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్..**



మాడ్గుల జులై 27(నిజం చెపుతాం) వెల్దండ మండలంలోని శ్రీశైలం రహదారిపై కొత్త చౌరస్తా సమీపంలో నేడు దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంతో పాటు కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మాడ్గుల మండల కేంద్రంలో మాట్లాడుతు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులతో పాటు రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## మాడ్గుల మండల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూతనివ్వాలి

**- బిఆర్ ఎస్ జిల్లా నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి**



మాడ్గుల జులై 27 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి సొంత ఊరు అయినప్పటికీ అభివృద్ధి చెందాల్సినంత వేగంగా చెందలేదని ఈ ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్తగారు ఊరైన మాడ్గుల మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తరచు వివిధ సందర్భాలలో మాట్లాడినప్పుడు మాడ్గుల మండలానికి చెందిన ఉద్దండ నాయకులు ఉన్నప్పటికీ దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి వద్దకు వెళ్లేవారు సొంత పనుల నిమిత్తం పోయారే తప్ప అభివృద్ధి కోసం అంతగా పట్టు పట్టనందునే హైదరాబాద్ కు సమీపంలో ఉన్న మాడ్గుల మండలం అభివృద్ధి చెందలేదని అంటుండేవారని రెడ్డి కృష్ణారెడ్డి శనివారం అన్నారు.మాడ్గుల మండలం సమీపం నుంచే (ఆర్ఆర్ఆర్) రోడ్డు వెళ్తున్నట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర ప్రగ్గాలే చేతిలో ఉన్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాడ్గుల మండల అభివృద్ధికి గాను పారిశ్రామికంగా,విద్యా పరంగా, వైద్య పరంగా నిధులను ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూయించి,రైతన్నలకు సాగునీరు అందించేందుకు పెండింగ్ లో ఉన్న డిండి, కల్వకుర్తి ఎత్తిపోతలకు నిధులు ఇవ్వాలని ఆయన కోరారు.

## పబ్లిక్ స్కూల్ లో బోనాల పండుగ సంబరాలు



**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రత్యూష-ప్రవీణ్ రెడ్డి దంపతులు**

జిన్నారం జులై 27(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తికి చెందిన బొల్లారం పబ్లిక్ స్కూల్లో శనివారం బోనాల పండుగ ఉత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. బోనాలతో ప్రకృతిని పూజించడం మన సంప్రదాయమన్నారు. సందర్భానుగుణంగా అద్భుత కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్న ప్రిన్సిపల్ ప్రభు గారిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి దంపతులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన బోనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో, కేజీబీవీలోని సమస్యలను పరిష్కరించాలని డీఈఓ కి వినతి పత్రం




రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 27, (నిజం చెపుతాం) ప్రభుత్వ పాఠశాలలో, కేజీబీవీ లోని సమస్యలు పరిష్కరించాలనీ డిఈఓకి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక టైలెట్స్ మరుగు దొడ్లు శుభ్రం చేయడానికి స్విపర్స్ లేక మురుకి వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే జిల్లా కేంద్రములో కుసుమ రామయ్య పాఠశాల టాయిలెట్స్ శుభ్రం లేక ఓవర్ ఫ్లో కావడం దాని నుండి వచ్చే వాసనతో అనారోగ్యానికి విద్యార్థులు గురవుతున్నారు అలాగే జిల్లాలో కేజీబీవీలల్లో కనీస మౌలిక వసతులు లేక నాణ్యమైన ఆహారం అందడం లేదు భోజనంలో నాణ్యత లేక తినలేక పోతున్నారు చలి కాలంలో గ్రిజర్ లు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, జిల్లాలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని తరగతి గదులు లేక చెట్ల కిందనే చదువుకునే దుస్థితి అనేక పాఠశాలలో ఉన్నది ఈ సమస్యలు పరిష్కారం చేయాలనీ లేకుంటే తీవ్రమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం. భాగంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, ఏబీవీపీ లా ఫోరమ్ విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, ఏబీవీపీ వింగ్ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి, శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా బోనాల పండుగ

తంగళ్లపల్లి, జూలై 27, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేంద్రంలో గల శ్రీ సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కల్లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వీధుల్లో ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, అందులో భాగంగా బోనాల పండుగ అనగా అమ్మ వారిని పూజించడము ఇది హిందువుల పండుగ ఇది ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో జరుపుకునే పండుగని, ఈ పండుగను సికింద్రాబాద్, హైదరాబాదు రాయలసీమలోని కొన్ని జిల్లాలలోని జరుపుకోవడం జరుగుతుంధని, ఈ పండుగ యొక్క చరిత్ర 1813వ సంవత్సరంలో హైదరాబాదు సికింద్రాబాద్లో ప్లేగు వ్యాధి సందర్భంగా చాలా మంది అనారోగ్యం పాలు కావడం జరిగిందని, దానిలో భాగంగా హైదరాబాదులోని మిలిటరీ భాగము మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని మహంకాళిని దర్శించుకుని అక్కడ పూజలు జరిపించారని హైదరాబాదులో, సికింద్రాబాద్లో ఉన్నటు వంటి రోగులు నయమైనట్టయితే అక్కడ హైదరాబాదులో మహంకాళి మాతను విగ్రహ ప్రతిష్ట చేసి పూజ చేయడం జరుగుతుందని పూజించడం జరిగింది. అప్పటి నుండి హైదరాబాద్ మరి సికింద్రాబాద్ లో ఉజ్జయిని మహంకాళి మాతను పూజించడం జరుగుతుందనీ అన్నారు. అమ్మవారిని పోతురాజు భద్రతతో తన పుట్టినింటికి తీసుకు పోవడం జరుగుతుందని, బోనం అనగా భోజనము ఆహారము అని అర్థము బోనముకు వేపాకులు మామిడాకులు పసుపు కుంకుమతో అలంకరణ చేయడం జరుగుతుందని, మట్టి కుండలోనే నైవేద్యం తయారు చేయడం జరుగుతుందని పాలు, నెయ్యి, పెరుగు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి వీటన్నిటితో తయారు చేసిన నైవేద్యమును అమ్మవారికి ప్రదర్శన చేసి భోజనం చేయడం జరుగుతుందని, ఇది ప్రతి సంఘం వారు జరుపుకునేటువంటి పండుగ ఇది ఒక వీధి పండుగగా తయారైంది అని చెప్పుకో వచ్చు తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత మన బోనాల పండుగను ప్రత్యేక రాష్ట్ర పండుగగా గుర్తింపు చేయడం జరిగింది, పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యము వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, సరిత, కీర్తన, వాణి, సందీప్, శ్రీనివాస్, ప్రణయ్, సౌమ్య, సౌజన్య, స్వరూప, ప్రసన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుని, విధార్థులు పాల్గోన్నారు.



## చంద్రంపేట పాఠశాలలో ఘనంగా ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలు




రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై27, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలను అందంగా అలంకరించి తీసుకవచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మన భారతదేశం సాంస్కృతి, సంప్రదాయలకు పుట్టినిల్లని, అందులో మన తెలంగాణ ప్రాంతంలో బోనాల పండుగ ప్రత్యేకతను సంతరించు కుందని, ఆషాఢ మాసంలో వ్యవసాయ దారులంతా తమకు పంటలు మంచిగా పండాలని గ్రామ దేవతలను కొలుస్తూ బోనాలను తీస్తూ తమ ఇష్ట దేవతలను మ్రొక్కుతారాని తెలిపారు. ప్రజలంతా ఆయురా ఆరోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సామాల దేవమని, కైరి పద్మ, కొండికొప్పుల రవి, వేముల అంజలి, ముంజ రమ, గువలకొండ శ్రీనివాస్, ఒద్యారం మధుసూదన్, కోలా హరిత రాణి, రుతిక, లత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ ను అందుకున్న డాక్టర్ బెజ్జంకి రవీందర్




వేములవాడ,జూలై 27,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సేవపురస్కార్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత, ఆర్.ఎం.పి డాక్టర్ అయిన బెజ్జంకి రవీందర్ తన డాక్టర్ వృత్తిని చేపడుతూ ఎంతో మందికి వైద్య సలహాలు ఇస్తూ తనవంతు వైద్య పరంగా ఆర్థికపరంగా సహకారం అందించడమే గాక ఎంత బిజీగా వున్న గత కోవిడ్ సమయం నుంచి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే అన్నదాన సేవా కార్యక్రమాల్లో తమ విలువైన సమయాన్ని కేటాయిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్. బెజ్జంకి రవీందర్ కి శనివారం రోజున హెూసూర్, కరెస్టా హెూటల్స్, తమిళనాడు స్టేట్ నందు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి నిర్వహించిన గౌరవ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమంలో భాగంగా బాబు విజయం ఫౌండర్ అండ్ హెల్త్ కోచ్ విజయన్ అకాడమీ అడ్వైజరీ బోర్డ్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ డాక్టర్ కె ఏ మనోకరన్ ఎక్స్ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ జ్ఞాన శేఖర్, ఎస్పీ కృష్ణగిరి, డాక్టర్ కుమార్ ఎక్స్ సెంట్రల్ గవర్నమెంట్ కౌన్సిల్ అడ్వకేట్ హైకోర్టు కర్ణాటక, మాలదేశ్ నీలప్ప గురు స్వామి చైర్మన్ మున్సిపల్ కార్పొరేషన్ హెూసూర్, స్వామి శ్రీ ఎస్ రవిచంద్రన్ శ్రీ గంగమ్మ దేవి శక్తిపీఠం, శ్రీ అగస్త్య గురూజీ ఆనందమయ మెడిటేషన్ అండ్ పీస్ ఫౌండేషన్ బెంగళూరు, డాక్టర్. చేరాల ప్రకాష్ ఆదర్శ కళానిలయం ఫౌండర్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ గార్ల చేతుల మీదుగా సోషల్ సర్వీసులో గౌరవ డాక్టరేట్ అందించారు.ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ డాక్టర్. బెజ్జంకి రవీందర్ వారు చేసిన సేవలకు గౌరవ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని, ఇంకా ఇలాంటి అవార్డులు పొందాలన్నారు.గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బెజ్జంకి రవీందర్ ని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అభినందించారు.

## ఘనంగా సీఆర్‌పిఎఫ్ 86వ వార్షికోత్సవం

భద్రాచలం జులై 27 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శనివారం సీ ఆర్ పి ఎఫ్ 212 బెటాలియన్ ప్రాంగణంలో సీ ఆర్ పి ఎఫ్ 86 వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా మరియు ప్రదర్శనతో జరుపుకున్నారు. బెటాలియన్ అధికారులు మరియు సైనికులు అమరవీరులకు నివాళులర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం క్వార్టర్ గార్డు వద్ద కమాండెంట్ గౌరవ వందనం స్వీకరించి సీ ఆర్ పి ఎఫ్ సాధించిన విజయాలను గురించి వివరించారు. సీ ఆర్ పి ఎఫ్ 86వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, అధికారులు, సబార్డినేట్ అధికారులు మరియు సైనికులతో పాటు స్థానిక సివిల్ స్కూల్, ఏటపాక పిల్లలతో కలిసి చెట్ల పెంపకాన్ని నిర్వహించారు. అనంతరం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 212 బిఎన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ సునీల్ ఖించి, డాక్టర్ ఎన్. శ్యామ్ కుమార్ మరియు కింది అధికారులు మరియు సైనికులందరూ సమావేశమయ్యారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



వేములవాడ,జూలై 27,(నిజం చెపుతాం)జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి నారాయణ రెడ్డి 93వ జయంతిని పునస్కరించుకొని ఈ నెల 29న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించే విశ్వాంబర సినారే జాతీయ సాహిత్య పునస్కార ప్రధానోత్సవ,నూతన పుస్తకం సమన్వితం ఆవిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి శ్రీమతి సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ వారు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## బసవతారక నగర్ వాసులకు నేనున్న అని భోరస ఇచ్చిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, 27 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారక నగర్ లో ఇండ్లు కోల్పోయిన బాధితులు న్యాయం చేయాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి మరియు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా సరైన న్యాయం చేస్తానని,అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్థానాని ,అధైర్య పడకూడదని ,అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇదివరకు ఇండ్లు పొందిన వారి లాగే మిగతా వారికి కూడా ఇండ్లు వచ్చేలా చూస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తామని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు గృహ నిర్మాణ పథకాలలో వెంటనే లబ్ది చేకూర్చేలా ఆదుకుంటామని, అదేవిధంగా వారికి గృహ నిర్మాణం పథకాలలో కేటాయించేంత వరకు వారికి తాత్కాలికంగా వసతి మరియు ఇతర సదుపాయాలు కలిపించి వారికి సరైన న్యాయం చేకూర్చేలా చేస్తానని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు ముళగిరి శ్రీనివాస్,ప్రభాకర్,రమేష్, రంగస్వామి ,సురేష్, రాజు , సత్య శ్రీశైలం,బసవతారక నగర్ వాసులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేత



వేములవాడ,జూలై 27,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణానికి చెందిన వేగండ్ల సరోజన,కుమ్మరి లక్ష్మి కి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం రోజున వారి వారి ఇళ్లకు వెళ్లి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడి చికిత్స తీసుకుంటున్న నిరుపేదలకు సీఎంఆర్ చెక్కులను అందజేయడం చాలా సంతోషకరమని వారన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, బిసి సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి చంద్రశేఖర్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్లు తోట రాజు, కొండ శేఖర్, నాయకులు లాల నగేష్, వస్తాది కృష్ణ గౌడ్,నాగుల మహేష్ గౌడ్, ఇన్నారం సాగర్, తదితరులు ఉన్నారు.

## శ్రీ బుజిలి మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు

గండిపేట్, జూలై 27 (నిజం చెపుతాం): బోనాల జాతరలో భాగంగా శ్రీ బుజిలీ మహంకాళి అమ్మవారి కి గోల్కొండ టెంపుల్ ప్రొఫెషనల్ వర్కర్స్ ప్రెసిడెంట్ సాయిబాబా చారి, శ్రీకాంత్ చారి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆదివారం భారీ ఎత్తున బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భోగి పరమేష్, కన్వీనర్ గురజాల అరవింద్, బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి మజ్జి పూర్ణచందర్ రావు, కార్వాన్ కన్వీనర్ ఆకుల గోవర్ధన్, మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.బోనాల కి ఏర్పాట్లు పూర్తి: జిహెచ్ఎంసి సర్కిల్-13 డిసి శశిరేఖ...బోనాల ఉత్సవాల్లో భాగంగా కార్వాన్ నియోజవర్గం పరిధిలోని అన్ని ఆలయాల వద్ద పారిశుద్ధ పనులను పూర్తి చేసినట్లు జిహెచ్ఎంసి సర్కిల్-13 శశిరేఖ తెలిపారు. అంతేకాకుండా వివిధ దేవాలయాల వద్ద బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లినట్లు డిసి పేర్కొన్నారు.



## ప్రతి ఒక్కరు రక్తదానంలో పాలుపంచుకోవాలి

**- రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి.**

మహేశ్వరం, జూలై 27 నిజం, న్యూస్ ప్రతినిధి:రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని శ్రీపాల్ కంపెనీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఇతరులకు ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది రక్తదానాన్ని చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రర్ రెడ్డి , జైపాల్, ప్రశాంత్ రెడ్డి, విఠల్ నాయక్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## టీ.జి. పాలిసెట్ స్పెషల్ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం



**- టి.పి.ఎస్ జేఏసీ %ు% టెక్నికల్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల అక్షయ్ కుమార్.**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి సిద్ధిక్ జులై 27 (నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్రంలోని నూతనంగా 10వ తరగతి పూర్తి చేసుకొని పాలిటెక్నిక్ డిప్లమాలో ఆసక్తి చూపుతున్న విద్యార్థులకు పాలీసెట్ స్పెషల్ అడ్మిషన్స్ ప్రవేశం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్స్ జేఏసీ %ు% టెక్నికల్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల అక్షయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ( ఎస్.బి.టి.ఈ.టి ) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ డిప్లమాలో చేరాలనుకునే విద్యార్థులకు నేటి నుంచి ప్రత్యేక విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రవేశాల కమిటీ కన్వీనర్ దేవసేన వెల్లడించారని, ఇందుకు జూలై 26న స్లాట్ బుకింగ్ ప్రక్రియ పూర్తయింది. జూలై 27న సర్టిఫికెట్ పరిశీలన ఉంటుందని, వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ అదే రోజు ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న కూడా ఈ ప్రక్రియ కొనసాగనుంది. జులై 31న కాలేజీ సీట్లు కేటాయిస్తారు. ఆగస్టు 2న సీట్ అలాట్మెంట్ అయిన సంబధిత కాలేజీలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కావున పాలిటెక్నిక్ డిప్లమా లో ఆసక్తి గల విద్యార్థులు అప్లైచేసుకోవాలని పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ %ు% టెక్నికల్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల అక్షయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు.

## టాటా ఏసీ, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు పై ఉన్న గుంతల పూడ్చివేత




వెల్గటూర్ జులై 27(నిజం చేపుతాం )వెల్గటూర్ మండలంలోని కుమ్మరి పల్లి మోడల్ స్కూల్ కి వెళ్ళడానికి ఉన్నటువంటి రోడ్లపై వర్షం పడుతుండడం వలన గతంలో రోడ్లను తవ్వడం వలన అవి గుంతలుగా ఏర్పడడం జరిగింది. అందువలన అటు వైపు వెళ్తున్న ప్రయాణికులకు గాని, విద్యార్థులకు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎవరి ఎలాంటి ఇబ్బంది జరగకూడదనే ఉద్దేశంతో ఆ గుంతలను మోడల్ స్కూల్, హై స్కూల్ సంబందించిన టాటా ఏసీ, ఆటో యూనియన్ అధ్యక్షులు కొత్త హరీష్ ఆధ్వర్యంలో రోడ్డు పై ఉన్న గుంతలను వారి యూనియన్ సభ్యుల సహకారంతో పూర్తిగా మట్టి, కంకరతో పుడ్చారు. ఈ సేవా చేసినందుకు వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగం సాయి,పొన్నం రామగౌడ్,కేశవ్, తరాళ్ల మల్లేష్, పంజాల రాజేందర్,తిరుపతి, రాము తదితరులు పాల్గొన్నారు

## బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కర్రోల స్వప్నభాస్కర్



(నిజం న్యూస్) గోపాల్పేట్ మండలం జులై 27 గోపాల్పేట శనివారం మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీకి చెందిన నల్లబోతుల శంకరయ్య అనారోగ్యంతో మరణించాడు ఈ విషయం తెలుసుకున్న కర్రల స్వప్న భాస్కర్ శనివారం రోజున మానవత దృక్పథంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లబోతుల వెంకటేష్, రాఘవేందర్,ప్రేమ్ కుమార్. పరమేష. శివ. కురుమూర్తి. రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## నేడు కల్వకుర్తి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







కల్వకుర్తి జులై 27 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి పర్యటనలో భాగంగా కొన్ని కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఆదివారం అనగా 28/07/2024 మధ్యాహ్నం 2:00 గంటలకు కల్వకుర్తి పట్టణంలోని ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న (బి.ఎస్.ఎన్.ఎల్) గ్రౌండ్ లో బహిరంగసభకు (పబ్లిక్ మీటింగ్) ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు. కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని కొట్రా చౌరస్తా వద్ద మాజీ కేంద్ర మంత్రి కీర్తిశేషులు సూదిని జైపాల్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ చేయనున్నారు. ఈ సభలో రేవంత్ రెడ్డి కల్వకుర్తి అభివృద్ధి కి ఎటువంటి వరాలు ఇవ్వనున్నారో కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కలవుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాలను ఘన విజయం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పట్టు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు , జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహా , నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొననున్నారు.

## కాప్రా డివిజన్లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సుడిగాలి పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్)కాప్రా డివిజన్ లో జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నాయని తెలుపుతూ వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి ,ఏ ఈ అభిషేక్, ఈ ఈ హరిలాల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరి రాజు వివిధ విభాగాల అధికారులు బి ఆర్ ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు బంక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా కు ఘన నివాళులు, బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్ )మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించే శాస్త్రవేత్తగా,విద్యావేత్తగా, రాష్ట్ర పతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని. కలలు కనండి.వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతలో స్ఫూర్తిని నింపిన మిస్సైల్ మ్యాన్ ఆయన.ఒక మారుమూల గ్రామంలో జన్మించి,దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మల్లేష్, సదానంద రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రఘురాం రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సందీప్ నేత, సత్యనారాయణ, చీమల భాను యాదవ్, సాయిలు, గుమ్మడి ప్రవీణ్, సలీం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## చిల్కానగర్ డివిజన్ ను గార్బేజ్ లేని డివిజన్ గా తీర్చేదిద్దడమే లక్ష్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ డిఈ చందన తో కలిసి చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో నిర్మానుష్య ప్రాంతాల్లో చెత్త గార్బేజ్ వేసే ప్రాంతాలను గుర్తించి అటువంటి ప్రాంతాలలో , చెత్త వేయకుండా ఉండడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం అధికారులను సమన్వయ పరుస్తూ, అటువంటి ప్రాంతాలలో కాలనీ సంక్షేమ సంఘాల సమన్వయంతో సీసీ కెమెరాస్ ఏర్పాటు చేసి చెత్త వెయ్యకుండా నిర్మూలించడం జరుగుతుంది,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ధర్మపురి కాలనీ అధ్యక్షులు మధుకర్ రెడ్డిని ప్రత్యేకంగా వారి కాలనీలోని నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలలో గార్బేజ్ వేస్తున్న ప్రదేశాలలో సీసీ కెమెరా లు సంక్షేమ సంఘం ద్వారా ఏర్పాటు చేసినందుకు సహకరించిన రిటైర్డ్ %జజవీదీ% డైరెక్టర్ సి హెచ్ మోహన్ రావు, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రవి సర్ దేశ్ముఖ కు ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు,త్వరలో ధర్మపురి కాలనీలోని ఓపెన్ ప్లేస్ లో పడే గార్బేజ్ పాయింట్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, మాణిక్ ప్రభు, వేణుగోపాల్ , శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, రమణమూర్తి, రత్న వేలు, ప్రకాష్ , శ్రీనివాస్ గుప్తా,శానిటేషన్ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు,

## చింతల హనుమాన్ దేవాలయం అర్చి దగ్గర బిటి రోడ్డు వేయాలి



**- బచ్చు రాము వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు**

వనపర్తి బ్యూరో 27 జూలై (నిజం న్యూస్) : వనపర్తి పట్టణ కేంద్రంలోని చింతల హనుమాన్ దేవాలయం ఆర్చి దగ్గర రోడ్ల వెడల్పు ఎత్తు పెరగడం వలన హనుమాన్ టెంపుల్ రోడ్డు కిందికి అయింది భక్తులు వర్షాకాలంలో వస్తున్నప్పుడు బండి స్కిట్ అయి కింద పడడం జరుగుతుంది కాబట్టి సిసి రోడ్డు వేయాలని కోరడం జరిగింది చిట్యాల రోడ్డులో కాంట్రాక్టర్ బీటీ రోడ్డు వేయకుండా వదిలి వేశారని వర్షం వస్తే మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి దేవాలయంలోకి ప్రజలు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంతున్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే మేగా రెడ్డి,మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ స్పందించి చి %శీ%తల హనుమాన్ దేవాలయం ఆర్చి దగ్గర బి టి రోడ్డు వేయించాలని కాలనీవాసులు కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంతోష్



**- ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్,కల్వకుర్తి ఆర్డిఓ శ్రీనివాస్, తాసిల్దార్ ఇబ్రహీం**

కల్వకుర్తి పట్టణం జులై 27 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని బి.ఎస్.ఎన్.ఎల్ గ్రౌండ్ లో బహిరంగసభకు (పబ్లిక్ మీటింగ్) తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నా సందర్భంగా బహిరంగ సభ ప్రాంగణం లో ఏర్పాట్లను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ , కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం క్షుణ్ణంగా పరిశీలించారు . ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సభా ప్రాంగణంలో ప్రజలు ఇబ్బందికి గురి కాకుండా ఎంట్రెన్స్ లు , టాయిలెట్, నీళ్ల , భద్రత, సకల సౌకర్యాలు , ప్రజలకు కల్పించాలని అధికారులకు ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతను అధికారులు పరిశీలించారు. ఇందులో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కొట్రా చౌరస్తా వద్ద మాజీ కేంద్ర మంత్రి కీ.శే.సూదిని జైపాల్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ కు రేవంత్ రెడ్డి చేతుల మీదగా విగ్రహా ఆవిష్కరణ జరగబోతుంది. ఆ ప్రాంతాన్ని కూడా అధికారులు సిబ్బందితో పనులు వేగవంతం చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్,కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం చిత్ర పఠాన్ని గీసిన మూగ ఆర్టిస్ట్ ఆగమయ్య



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జులై 27(నిజం చెపుతాం ) భారత మాజీ రాష్ట్రపతి క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం వర్ధంతిని ఈ రోజు దేశవ్యాప్తజరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సిర్గాపూర్ మండలం కడపల్ గ్రామానికి చెందిన మూగ చిత్ర కళాకారుడు గూడూరు ఆగమప్ప అబ్దుల్ కలాం చిత్రపటాన్ని పెన్సిల్ తో గీసి శనివారం నివాళు లర్పించాడు. భారతదేశాన్ని అభివృద్ధి దిశగా కృషిచేసిన ఈయన భారతరత్నతో పాటు అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నారని ఆర్టిస్టు పేర్కొన్నాడు.

## డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ కేసులో పట్టుబడితే జైలుకే




**- నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.**

**- జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ వింగ్ ప్రారంభం.**

- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు - ఎస్పీ గైక్వాడ్ రఘునాథ వైభవ్.

నాగర్ కర్నూల్ ఎస్పీ కార్యాలయం ప్రతినిధి సిద్ధిక్ జులై 27 (నిజం చెపుతాం ):-నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని వాహనదారులతో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ (ఐ.పీ.ఎస్ ) తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని 200 మందికి వాహనాదారులతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి రోడ్డు భద్రత నియమాలను గురించి ప్రతిజ్ఞ చేయించి, అందరూ కచ్చితంగా రోడ్ నియమాలను పాటించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాహనాన్ని సీజ్ చేసి వాళ్లకు జైలుకు పంపిస్తామని అని ఎస్పీ హెచ్చరించారు. శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, వితౌట్ నెంబర్ ప్లేట్, ఉన్న వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ట్రాఫిక్ రూల్స్ గురించి వివరిస్తూ రోడ్డు ప్రమాదాలు నిలువరించడానికి ట్రాఫిక్ పోలీసులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ (ఐ.పీ.ఎస్ ), పోలీస్ అధికారులు ,వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను వంచించిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్



**- బారస జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా జూలై 27 మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ప్రయోజనాలను తెలంగాణ మనోభావాలను తెలంగాణ అభివృద్ధిని తుంగలో తొక్కినట్టుగా అనిపించాయ కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ఎనిమిది సీట్లు ఎంపీలుగా గెలిపించి మరో కేంద్ర పార్టీ కాంగ్రెస్ పార్టీకి 8 సీట్లు గెలిపించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అటు కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపగా ఇప్పటివరకు ప్రతిపక్ష మైనటువంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మనోభావాలను తెలంగాణకు రావలసినటువంటి హక్కులను తెలంగాణకు రావాల్సిన నిధులను రాబట్టడంలో విఫలమైంది తెలంగాణ ప్రజలు దీన్ని గ్రహించి ప్రాంతీయ పార్టీలే మన ప్రాంతం పైన ప్రేమ ఉంటదని మన ప్రాంతపై మన ప్రాంతం కోసం పోరాడతారని ఇప్పటికైనా మేలుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమితి ఒక్కటే తెలంగాణ మనోభావాలకు తెలంగాణ అభివృద్ధి కోసం పోరాడుతుంది అనేది గ్రహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## వనమయమైన శ్రీ గ్లోబల్ హైస్కూల్

జూలై 27(నిజం చెప్తాం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ప్రతి ఏట ఆషాడ మాసంలో నిర్వహించే గోరింటాకు సంబరాలు మరియు వన మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారంలో విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు మరియు చెట్ల వల్ల సమస్త మానవాళి కి జరిగే ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పిల్లలు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రీన్ కలర్ దుస్తులు ధరించి అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నక్క స్వాతి వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి తునికి పూజ డైరెక్టర్లు శ్రీ నక్క భాస్కర సాయి కోయల్ కార్ శరత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు డ్రైవర్ మిత్రులు అందరూ పాల్గొన్నారు

## ఘనంగా బి ఆర్ ఎస్ నాయకులు శ్రీశైలం యాదవ్ పుట్టినరోజు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 27,( నిజం న్యూస్ )మల్లాపూర్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు శ్రీశైలం యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్ పి కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.